RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక





ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 46, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 18 - మే - 2026 , వెల రూ.5/-

## మిస్టర్ మోదీ... దేశం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతోంది... బదులివ్వండి



అమరావతి: నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 2024, 2026 సంవత్సరాల పరిస్థితులను పోలుస్తూ ప్రభుత్వ వైఖరిపై ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదేపదే పేపర్ లీక్‌లు జరుగుతున్నా ప్రభుత్వం కఠిన చర్యలు

## వడగాల్పులకు 3,000 కోళ్లు బలి.. పిడుగుపాటుకు యువకుడు, 30 గొర్రెల మృతి



హైదరాబాద్: తెలంగాణలో విపరీత వాతావరణ పరిస్థితులు ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. ఒకవైపు భానుడి ప్రతాపంతో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతుండగా, మరోవైపు అకాల వర్షాలు, పిడుగులతో తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ఎండల తీవ్రతకు వేలాది కోళ్లు ప్రాణాలు కోల్పోగా, పిడుగు పాటుకు ఓ యువకుడు, మూగజీవాలు

## జీవితంలోనే అత్యంత కష్టకాలం... తీవ్రమైన మానసిక క్షోభను ఎదుర్కొన్నాం: బండి సంజయ్



అదే సమయంలో తన తల్లి గుండెపోటుకు గురయ్యారని... అది తమకు తీవ్రమైన మానసిక క్షోభను కలిగించింది

### మోదీ అనాలోచిత విధానాలతో

# దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలు

### యుద్ధాన్ని సాకుగా చూపి సామాన్యుల నడ్డి విరచడమే

పెట్రో ధరల పెంపు ఏ మాత్రం సమర్థనీయం కాదు

ఎన్నికలకు ముందు ధరలు పెంచం అని పదే పదే ప్రకటించారు

ఫలితాలు వచ్చాక లీటరుకు రూ.3 పెంచడం ప్రజల్ని వంచించడమే



హైదరాబాద్: నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేంద్రం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని ఆయన శనివారం ఎక్స్‌లో తెలిపారు. ధరల పెంపు నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని, మిగతా..2లో



## ఇందిరమ్మ ఇళ్లు... కేంద్రం వాటా కోసం ఎదురు చూస్తున్నాం: మంత్రి పొంగులేటి

కేంద్రం నుంచి ఒక్కో ఇంటికి సుమారు ఒక లక్షా 13 వేల రూపాయిల వాటా విడుదల కావాల్సి ఉంది

కేంద్రం నుంచి నిధుల వస్తాయన్న నమ్మకంతో ఇందిరమ్మ లబ్దిదారులకు ఫైనల్ బిల్లులు ఆపడం జరిగింది

ఒక్కో ఇందిరమ్మ ఇంటికి 1.60 లక్షల రూపాయిలను తాత్కాలికంగా ఆపాం

15-20 రోజుల్లోగా విడుదల చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే భరించి లబ్దిదారులకు నిధులు అందజేస్తుంది మిగతా..2లో



## బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడం దేశానికే అవమానం: కేటీఆర్

పోక్సో కేసులో బండి సంజయ్ కుమారుడు అరెస్ట్

ఈ నేపథ్యంలోనే కేటీఆర్ విమర్శలు

నిందితుణ్ని 9 రోజులు కేంద్ర మంత్రే దాచారని ఆరోపణ

బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్

అమరావతి: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక మిగతా..2లో



## అమరావతిలో క్వాంటం -సెక్యూర్ టెస్ట్ బెడ్..

ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ వేదికగా పరిశోధనలు

-సైబర్ రక్షణ పరిష్కారాలకు కేంద్రంగా అమరావతి

- మేకిన్ ఇండియా సాంకేతికతలకు ఈ ప్రాజెక్టుతో ఊతం

అమరావతి: దేశంలోనే తొలి క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ అమరావతిలో ఏర్పాటు కానుంది. ఈ సరికొత్త ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ టెలికమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం సందర్భంగా ఆయన 'ఎక్స్' వేదికగా ఈ విషయాలు వెల్లడించారు. భారత ప్రభుత్వ సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన మిగతా..2లో

## భారత్ చేతిలో కిల్లర్ మిస్సైల్...

### చైనా నౌక ఫ్యుజియాన్ ను నిమిషాల్లో ధ్వంసం చేయగలదు!

భారత్ అమ్ములపొదిలో 'ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కిల్లర్' క్షిపణి

గంటకు 12,000 కిలోమీటర్ల వేగం, 1,500 కిలోమీటర్ల దాడి పరిధి

చైనాకు చెందిన అత్యాధునిక ఫూజియన్ క్యారియర్‌ను సైతం ధ్వంసం చేయగల సామర్థ్యం

డీఆర్‌డీఓ అభివృద్ధి.. త్వరలో నౌకాదళంతో యూజర్ ట్రయల్స్ ప్రారంభం

హిందూ మహాసముద్రంలో గణనీయంగా పెరగనున్న భారత సైనిక శక్తి



ఢిల్లీ: రక్షణ రంగంలో స్వయం సమృద్ధి దిశగా భారత్ మరో భారీ ముందడుగు వేసింది. శత్రు దేశాల భారీ యుద్ధ నౌకలను, ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్లను సైతం సముద్రంలోనే జలసమాధి చేయగల అత్యంత శక్తివంతమైన మిగతా..2లో

## ఆ ఆరు రోజులు తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

### తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరిక

మే 19 నుంచి 24 వరకు అత్యంత తీవ్రంగా వడగాలులు

45 డిగ్రీలు దాటి రికార్డు స్థాయి ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం

ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచన

వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, రోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని సలహా



అమరావతి/హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండలు దంచికొట్టనున్నాయి. రానున్న వారం రోజుల పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 19 నుంచి 24వ తేదీ మిగతా..2లో



## నరసరావుపేట డీఎస్పీకి తన పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజని

డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజిని

అట్రాసిటీ కేసులో హైకోర్టు షరతులతో కూడిన ఆదేశం

## 11వ శతాబ్ది నాటి చోళుల రాగి ఫలకాలు భారత్‌కు రాక

భారత్‌కు తిరిగి వస్తున్న చోళుల కాలం నాటి రాగి ఫలకాలు..'

నెదర్లాండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ

రాజరాజ చోళుడు, రాజేంద్ర చోళుడి కాలం నాటివిగా గుర్తింపు

ఇది ప్రతి భారతీయుడికి ఆనంద క్షణమన్న ప్రధాని మోదీ

1862 నుంచి లైడెన్ యూనివర్సిటీ వద్ద ఉన్న ఫలకాలు



'ఇది ప్రతి భారతీయుడికి ఆనంద క్షణం":మోదీ

ఢిల్లీ: భారత చారిత్రక, సాంస్కృతిక వారసత్వానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. 11వ శతాబ్దానికి చెందిన చోళుల కాలం నాటి అమూల్యమైన రాగి ఫలకాలు నెదర్లాండ్స్ నుంచి తిరిగి స్వదేశానికి రానున్నాయి. మిగతా..2లో

# దేశాల భవిష్యత్‌కు ప్రపంచ టెలీకమ్యూనికేషన్ కీలకం

ప్రపంచస్థాయి క్వాంటం వ్యవస్థ దిశగా మరో ముఖ్యమైన అడుగు

ఏప్రిల్ 14న 'క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్' ప్రారంభోత్సవం



అమరావతి: దేశాల భవిష్యత్‌కు ప్రపంచ టెలీకమ్యూనికేషన్ కీలకం కానుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏప్రిల్ 14న 'క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్' ప్రారంభోత్సవం తర్వాత.. ప్రపంచస్థాయి క్వాంటం వ్యవస్థ దిశగా మరో ముఖ్యమైన అడుగు పడిందన్నారు. దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో క్వాంటం వ్యాలీ ఆవిష్కరణలు, పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ విభాగానికి చెందిన సీడాట్, అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో దేశంలో తొలి క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ ఏర్పాటు కానుందని చెప్పారు. ఇది పరిశోధనలకు, పరీక్షలకు తోడ్పడుతుందన్నారు. ఈ చొరవ డిజిటల్ సౌకర్యాలకు మనమిచ్చే నిబద్ధతను బలోపేతం చేస్తుందని, అమరావతిని డీప్-టెక్ ఆవిష్కరణల హబ్‌గా నిలుపుతుందని తెలిపారు. ఏపీ విద్యార్థులు భాగస్వాములు కావడానికి అవకాశాలను సృష్టిస్తుందన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు.

## ప్యాంటు జేబుల్లో రూ.5.5 కోట్ల విలువైన బంగారం దాచిన భారత సంతతి వ్యక్తి అరెస్టు

ఢిల్లీ: ప్యాంటు జేబుల్లో రూ. 5.5 కోట్ల విలువైన 115 బంగారు బిస్కెట్లను దాచి అక్రమ రవాణాకు పాల్పడిన భారత సంతతి వ్యక్తిని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ (ఐజీఐ) విమానాశ్రయంలో అధికారులు అరెస్టు చేశారు. ఈ బంగారాన్ని నిందితుడు ప్రత్యేకంగా రూపొందించిన తన ప్యాంటు ప్యాకెట్లలో పెట్టుకుని తీసుకురావడం గమనార్హం. నిందితుడు అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ఎయిరిండియా విమానంలో ఢిల్లీకి వచ్చాడు. విమానాశ్రయంలో దిగి గ్రీన్ ఛానల్ మార్గంలో వెళ్ళేందుకు ప్రయత్నించగా, కస్టమ్స్‌కు చెందిన ఎయిర్ ఇంటెలిజెన్స్ విభాగాధికారులు అనుమానించి అడ్డుకున్నారు. అతనిని పూర్తిగా తనిఖీ చేయగా ట్రౌజర్‌లో ప్రత్యేకంగా రూపొందించిన ప్యాకెట్లలో బంగారు బిస్కెట్లు బయటపడ్డాయి. వాటిని అధికారులు స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## త్వరలోనే మేడిన్ ఇండియా సీ-295 విమానం... పైలట్ ను కాపాడేందుకు అమెరికా ఉపయోగించిన విమానం ఇదే!

ఢిల్లీ: భారత రక్షణ తయారీ రంగంలో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశంలో తొలిసారిగా ప్రైవేటు రంగంలో తయారైన సీ-295 సైనిక రవాణా విమానం త్వరలోనే గగనవిహారం చేసేందుకు సిద్ధమవుతోంది. గుజరాత్‌లోని వడోదరలో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్) దీన్ని నిర్మించింది. దశాబ్దాలుగా ప్రభుత్వరంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఆధిపత్యంలో ఉన్న ఈ రంగంలోకి టాటా రాకతో కీలక మార్పు రాబోతోంది. ఇటీవల ఈ విమానాన్ని హ్యాంగర్ నుంచి బయటకు తీసుకువస్తున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో కనిపించినా అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. అయితే, గత గురువారం నాడు వైమానిక దళ డిప్యూటీ చీఫ్ ఎయిర్ మార్షల్ ఏ.కే. భారతి వడోదరలోని టాటా అసెంబ్లీ లైన్‌ను సందర్శించడంతో, తొలి విమాన ప్రయోగానికి సన్నాహాలు జరుగుతున్నట్లు స్పష్టమైంది. వాస్తవానికి సెప్టెంబర్ నాటికి ఇది సిద్ధమవుతుందని భావించినా, షెడ్యూల్ కంటే ముందుగానే పనులు పూర్తి కావడం విశేషం. 2021లో కుదిరిన రూ.21,935 కోట్ల ఒప్పందం ప్రకారం, వాయుసేన కోసం మొత్తం 56 విమానాలను కొనుగోలు చేస్తున్నారు. వీటిలో 16 స్పెయిన్ నుంచి రాగా, మిగిలిన 40 విమానాలను టాటా సంస్థ భారత్‌లోనే తయారు చేస్తోంది. పాతబడిన అవ్రో-748 విమానాల స్థానంలోకి ఇవి రానున్నాయి. ఈ విమానం 9.5 టన్నుల బరువును లేదా 70 మంది సైనికులను మోసుకెళ్లగలదు. ముఖ్యంగా, ఎత్తైన, కఠినమైన ప్రదేశాల్లో ఎలాంటి రన్‌వే లేనిచోట కూడా కేవలం 320 మీటర్ల చిన్న స్థలంలో టేకాఫ్, ల్యాండింగ్ చేయగలదు. ఈ ప్రాజెక్టు ద్వారా రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ దిశగా కీలక ముందడుగు పడినట్లయింది. ఈ ఫ్యాక్టరీ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలు రానున్నాయి. భవిష్యత్తులో ఈ విమానాలను ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇటీవల ఇరాన్ తో యుద్ధంలో శత్రు భూభాగంలో చిక్కుకున్న తన పైలెట్ ను కాపాడేందుకు అమెరికా ఉపయోగించింది కూడా ఈ సీ-295 విమానమే.

## ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ కీలక కమాండర్ హదాద్ మృతి

ఢిల్లీ: ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో గాజాలోని హమాస్ సాయుధ విభాగాధిపతి ఇజ్ అల్ హదాద్ మృతి చెందాడు. అతను మృతి చెందినట్లు హమాస్ కూడా ధృవీకరించింది. తాము చేసిన దాడుల్లో హమాస్ కీలక నేత మృతి చెందినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇజ్ అల్ హదాద్ 2023 అక్టోబర్ 7వ తేదీన జరిపిన దాడులకు సూత్రధారుల్లో ఒకరిగా పేర్కొంది. ఈ దాడుల్లో అతడి భార్య, కుమార్తె కూడా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. హమాస్ కీలక నేత మొహమ్మద్ సిన్వర్ మృతి తర్వాత ఆయన బాధ్యతలను హదాద్ తీసుకున్నాడు. ఇజ్రాయెల్ రక్షణ దళాలపై దాడులకు వ్యూహరచన చేయడంలో హదాద్ కీలకంగా వ్యవహరించాడు. యుద్ధం సమయంలో ఇజ్రాయెల్ సైనికులను పట్టుకోవడంతో పాటు, వారిని తనకు రక్షణ కవచంగా ఉపయోగించుకున్నాడు. హమాస్ స్థావరాల పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించాడు.

## జీవితంలోనే అత్యంత కష్టకాలం... తీవ్రమైన మానసిక క్షోభను ఎదుర్కొన్నాం: బండి సంజయ్

హైదరాబాద్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎక్స్ వేదికగా గత కొద్ది రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలపై ఎమోషనల్ పోస్టు చేశారు. గడిచిన వారం రోజులు తమ జీవితంలోనే అత్యంత కష్టకాలం అని తెలిపారు. అదే సమయంలో తన తల్లి గుండెపోటుకు గురయ్యారని... అది తమకు తీవ్రమైన మానసిక క్షోభను కలిగించిందని చెప్పారు. అయితే ఈ కష్టకాలంలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది చూపిన ప్రేమ, మద్దతు తనకు దృఢంగా నిలబడే శక్తిని ఇచ్చాయని చెప్పారు. అదే సమయంలో తన కొడుకు భగీరథ్ అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించిన బండి సంజయ్... వ్యక్తిగత కుటుంబ విషయం అని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని అభ్యర్థించారు. ఇందుకు సంబంధించి న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. "గడిచిన వారం రోజులుగా మా కుటుంబం మా జీవితంలోనే అత్యంత భావోద్వేగభరితమైన కష్టకాలాన్ని ఎదుర్కొంది. బాధ, ఆందోళన, నిస్సహాయత, తీవ్రమైన మానసిక ఒత్తిడితో కూడిన క్షణాలు ఎదురయ్యాయి. ఈ పరిస్థితి మా కుటుంబం మొత్తాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. ఈ కష్టకాలంలో మా అమ్మ గుండెపోటుకు గురయ్యారు... అది మాకు చాలా తీవ్రమైన మానసిక క్షోభను కలిగించింది. కానీ ఈ కష్ట సమయంలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది చూపిన అపారమైన ప్రేమ, మద్దతు నాకు దృఢంగా నిలబడే శక్తిని ఇచ్చాయి. మాకు అండగా నిలిచి, మా కోసం మాట్లాడి, మా కోసం ప్రార్థించి, మానసికంగా మద్దతు ఇచ్చిన ప్రతి బీజేపీ కార్యకర్తకు, నాయకుడికి, మద్దతుదారుడికి, స్నేహితుడికి, మీడియా, సోషల్ మీడియా సభ్యులకు నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. మారుమూల గ్రామాల నుంచి నగరాల వరకు, యువకుల నుండి వృద్ధుల వరకు, లెక్కలేనంత మంది ప్రజలు మా గురించి ఆందోళన చెందారు. ఆప్యాయతతో మాకు మద్దతుగా నిలిచారు.

## ఈసారి ముందే రుతుపవనాలు.. కానీ 'ఎల్ నినో' గండం!

ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే దేశంలోకి ప్రవేశించనున్నాయి. సాధారణంగా జూన్ 1న కేరళను తాకే రుతుపవనాలు, ఈసారి మే 26నే తీరాన్ని పలకరించనున్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఇటీవల ప్రకటించింది. మే 28 నాటికి పశ్చిమ తీరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అయితే, ఈ సానుకూల వార్తతో పాటే ఓ ఆందోళనకరమైన అంశం కూడా ఉంది. ఎల్ నినో ప్రభావంతో ఈ సీజన్‌లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే ప్రమాదం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ శాఖ తన తొలి దశ అంచనాలో, జూన్-సెప్టెంబర్ మధ్య వర్షపాతం 92 శాతం మాత్రమే నమోదై, సాధారణం కంటే తక్కువగా ఉంటుందని పేర్కొంది. రుతుపవనాలు ముందుగా రావడం, మొత్తం వర్షపాతానికి ప్రత్యక్ష సంబంధం ఉండదని వాతావరణ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రుతుపవనాల సమయంలో ఏర్పడే అల్పపీడనాలపైనే వర్షపాతం ఆధారపడి ఉంటుందని ప్రైవేటు వాతావరణ సంస్థ 'స్కైమెట్ వెదర్' వైస్ ప్రెసిడెంట్ మహేష్ పాలవత్ వివరించారు. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కడాన్నే ఎల్ నినో అంటారు. దీనివల్ల భారత ఉపఖండం వైపుగా వచ్చే తేమ గాలులు తగ్గిపోయి, వర్షపాతం తగ్గుతుంది. ఈ ఏడాది మే-జూలై మధ్య ఎల్ నినో ఏర్పడేందుకు 82 శాతం అవకాశాలు ఉన్నాయని అంచనా. గతంలో 2015-16లో తీవ్రమైన ఎల్ నినో కారణంగా దేశంలో వర్షపాతం 86 శాతం మాత్రమే నమోదైంది. ముఖ్యంగా మహారాష్ట్రలోని మరాఠ్వాడాలో 40 శాతం లోటుతో తీవ్ర నీటి కొరత, పంట నష్టం సంభవించింది. మొత్తం మీద, రుతుపవనాలు ముందుగా రావడం రైతులకు కొంత ఊరటనిచ్చే అంశమే అయినా, ఎల్ నినో ముప్పు నేపథ్యంలో వ్యవసాయం, నీటి నిల్వలు, దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నరసరావుపేట డీఎస్పీకి తన పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజని

అమరావతి: మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజని తన పాస్‌పోర్ట్‌ను నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో అప్పగించారు. తనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు విధించిన షరతుల మేరకు ఆమె ఈ చర్య తీసుకున్నారు. ఆదివారం నాడు ఆమె డీఎస్పీ కార్యాలయానికి వచ్చి పాస్‌పోర్ట్‌ను పోలీసులకు అందజేశారు. వివరాల్లోకి వెళితే, చిలకలూరిపేటకు చెందిన టీడీపీ నేత పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు యడ్లపాడు పోలీసులు విడదల రజిని, ఆమె అనుచరులపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసులో అరెస్టు కాకుండా ఉండేందుకు రజిని హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం, ఆమె విదేశాలకు వెళ్లకుండా పాస్‌పోర్ట్‌ను తక్షణం పోలీసులకు అప్పగించాలని షరతులతో కూడిన ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను పాటిస్తూ, విడదల రజిని తన న్యాయవాదులతో కలిసి నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావును కలిశారు. పాస్‌పోర్ట్‌ను ఆయనకు అందజేసి, సంబంధిత రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత విడదల రజిని వరుస కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి రూ. 2.20 కోట్లు వసూలు చేశారన్న ఆరోపణలపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఆమె మరిది విడదల గోపిని అధికారులు అరెస్టు కూడా చేశారు.

## బండి భగీరథ్ అరెస్ట్.. కేంద్రానికి సంబంధం లేదు: కిషన్ రెడ్డి

హైదరాబాద్: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసులో అరెస్ట్ కావడంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్పందించారు. భగీరథ్ ఇప్పటికే సరెండర్ అయ్యాడని గుర్తుచేశారు. ఇక దానిపై చర్చించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఈ కేసుతో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. పూర్తిగా రాష్ట్ర పోలీసులే ఈ వ్యవహారాన్ని చూసుకుంటారని వివరించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు.

ప్రతిపైసా కేంద్రానిదే

మరోవైపు ధాన్యం సేకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లకు ప్రతిపైసా కేంద్రమే ఇస్తోందని వెల్లడించారు. అయినా రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా సన్న వడ్లకు రాష్ట్రం బోనస్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యంపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారని.. వారికి రాష్ట్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. మంత్రులు స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో కొనుగోళ్లను పర్యవేక్షించాలని సూచించారు.

## మోదీ అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలు

మొదటి పేజి తరువాయి

నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని సీఎం స్పష్టం చేశారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప ఫలితాలు తెచ్చిన పాలసీ కాదని తేలిపోయిందని ఆయన పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని, యువత ఉపాధికి గ్యారంటీ లేని పరిస్థితి దాపురించిందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందని విమర్శించారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తూ ఇప్పుడు పరాకాష్ఠకు చేరిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమేనని ఆయన వివరించారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ధరల పెంపు నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం అని పదే పదే ప్రకటించి ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే లీటరుకు రూ.3 చొప్పున పెంచడం ప్రజల్ని వంచించడమేనని విమర్శించారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని.. ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లు... కేంద్రం వాటా కోసం ఎదురు చూస్తున్నాం: మంత్రి పొంగులేటి

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథకంకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ వాటాగా రావాల్సిన నిధుల కోసం ఈ ఏడాది మార్చి నుంచి ఎదురుచూస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కేంద్రం నుంచి ఒక్కో ఇంటికి సుమారు ఒక లక్షా 13 వేల రూపాయిల వాటా విడుదల కావాల్సి ఉందని చెప్పారు. కేంద్రం నుంచి నిధుల వస్తాయన్న నమ్మకంతో ఇందిరమ్మ లబ్దిదారులకు ఫైనల్ బిల్లులు ఆపడం జరిగిందని అన్నారు. అయితే ఆ నిధుల కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు కేంద్రం నుంచి గ్రామీణ ప్రాంతానికి ఒక ఇల్లు కూడా మంజూరు కాలేదని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం రోజున మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లకు కేంద్రం నుంచి రావాల్సిన వాటా కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధుల కోసం పలుమార్లు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు తాను కూడా కేంద్రాని అభ్యర్థన చేశానని చెప్పారు. ఆ నిధుల విడుదల కోసం ప్రయత్నిస్తున్నామని... ఈ క్రమంలోనే ప్రస్తుతం పూర్తయిన ఒక్కో ఇందిరమ్మ ఇంటికి 1.60 లక్షల రూపాయిలను తాత్కాలికంగా ఆపామని తెలిపారు. ఒకవేళ కేంద్రం మరో 15-20 రోజుల్లోగా విడుదల చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే భరించి లబ్దిదారులకు నిధులు అందజేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో తొలివిడత మూడున్నర లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా ఇంతవరకు సుమారు 1.32 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని మంత్రి పొంగులేటి తెలిపారు. జూన్ నెలాఖరుకల్లా 68 నుంచి 72 వేల ఇండ్లు శ్లాబ్‌ల నిర్మాణం పూర్తవుతుందన్నారు.

## అమరావతిలో క్వాంటం -సెక్యూర్ టెస్ట్ బెడ్..

మొదటి పేజి తరువాయి

సి-డాట్, అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. అమరావతిలోని ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీలో ఈ టెస్ట్ బెడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. నెక్స్ట్ జనరేషన్ సైబర్ డిఫెన్స్ సొల్యూషన్లకు అమరావతి ఇకపై కేంద్ర బిందువుగా మారుతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. సురక్షితమైన సమాచార మార్పిడి, నమ్మకమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు దేశ భవిష్యత్తుకు ఎంతో కీలకమని చంద్రబాబు పేర్కొన్నారు. గత ఏప్రిల్ 14న క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్ ప్రారంభమైనప్పటి నుంచి ఏపీలో కీలక అడుగులు పడుతున్నాయి. టెలికమ్యూనికేషన్, ఐటీ, క్వాంటం రంగాల్లో అమరావతి వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ కొత్త టెస్ట్ బెడ్ క్వాంటం కమ్యూనికేషన్ హార్డ్‌వేర్, ఆప్టికల్ సిస్టమ్స్, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీల పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడనుంది. దీనివల్ల మేక్ ఇన్ ఇండియా టెక్నాలజీలకు ఊతం లభించడంతో పాటు అమరావతికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కుతుంది. డీప్-టెక్ ఆవిష్కరణలకు ఏపీ రాజధాని కీలక కేంద్రంగా మారబోతోంది. ప్రపంచ భవిష్యత్తును మార్చే సాంకేతికతలను రూపొందించడంలో ఏపీ విద్యార్థులు, స్టార్టప్‌లు భాగస్వాములు కావడానికి ఇది మంచి అవకాశమని చంద్రబాబు అన్నారు. ఈ అద్భుతమైన ప్రాజెక్టు కోసం శ్రమిస్తున్న సంస్థలకు అభినందనలు తెలిపారు. ఇందులో భాగస్వాములైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, యువ ఆవిష్కర్తలకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## 11వ శతాబ్ది నాటి చోళుల రాగి ఫలకాలు భారత్‌కు రాక

మొదటి పేజి తరువాయి

నెదర్లాండ్స్‌లోని ది హేగ్‌లో నిన్న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ ఫలకాలను భారత్‌కు అప్పగించారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ, డచ్ ప్రధాని రాబ్ జెట్టెన్ హాజరయ్యారు. ఈ రాగి ఫలకాల సెట్‌లో 21 పెద్దవి, 3 చిన్న ఫలకాలు ఉన్నాయి. వీటిపై సంస్కృతం, తమిళ భాషల్లో శాసనాలు ఉన్నాయి. తన తండ్రి రాజరాజ చోళుడు ఇచ్చిన వాగ్దానాన్ని కుమారుడైన రాజేంద్ర చోళుడు అధికారికంగా నెరవేర్చిన చారిత్రక ఘట్టాన్ని ఇవి వివరిస్తాయి. నాగపట్నంలోని బౌద్ధ విహారానికి అనైమంగళం గ్రామ ఆదాయాన్ని కేటాయించినట్లు ఈ ఫలకాలలో పొందుపరిచారు. చోళుల వైభవాన్ని, పరిపాలనా దక్షతను ఈ శాసనాలు తెలియజేస్తాయి. దాదాపు 1862 నుంచి ఈ ఫలకాలు నెదర్లాండ్స్‌లోని లైడెన్ యూనివర్సిటీ ఆధీనంలో ఉన్నాయి. వలస పాలన కాలంలో వీటిని అక్రమంగా తరలించారని నిర్ధారించిన డచ్ కమిటీ సిఫారసుల మేరకు, భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనతో వీటిని తిరిగి అప్పగించడానికి నెదర్లాండ్స్ ప్రభుత్వం అంగీకరించింది. ఈ పరిణామంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఇది ప్రతి భారతీయుడికి ఆనంద క్షణం" అని పేర్కొన్నారు. చోళుల గొప్పతనాన్ని, వారి సంస్కృతిని, సముద్ర వాణిజ్య నైపుణ్యాన్ని భారత్ ఎంతో గర్వంగా స్మరించుకుంటుందని తెలిపారు. ఈ ఫలకాలను ఇన్నాళ్లు భద్రపరిచిన లైడెన్ యూనివర్సిటీకి, నెదర్లాండ్స్ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ఈ ఫలకాలను అధికారికంగా భారత్‌కు తరలించనున్నారు.

## మిస్టర్ మోదీ... దేశం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతోంది... బదులివ్వండి

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోందని ఆరోపించారు.

ఈ సందర్భంగా రాహుల్ తన వ్యాఖ్యలలో...

నీట్ 2024: పేపర్ లీక్ అయింది. పరీక్ష రద్దు కాలేదు. మంత్రి రాజీనామా చేయలేదు. సీబీఐ విచారణ, ఒక కమిటీ ఏర్పాటయ్యాయి.

నీట్ 2026: పేపర్ లీక్ అయింది. పరీక్ష రద్దు అయింది. కానీ మంత్రి మాత్రం ఇప్పటిదాకా రాజీనామా చేయలేదు. మళ్లీ సీబీఐ విచారణ, మరో కమిటీ ఏర్పాటవుతుంది" అంటూ ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీకి దేశం తరఫున కొన్ని ప్రశ్నలు సంధిస్తున్నానని రాహుల్ పేర్కొన్నారు. "మిస్టర్ మోదీ, దేశం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతోంది. వాటికి సమాధానం చెప్పండి!" అంటూ మూడు సూటి ప్రశ్నలను లేవనెత్తారు.

1. పదేపదే పేపర్ లీక్‌లు ఎందుకు జరుగుతున్నాయి?. 2. ఈ "పరీక్షా పే చర్చ" (పేపర్ లీక్‌లపై చర్చ) విషయంలో మీరెందుకు మౌనంగా ఉంటున్నారు?.

3. పదేపదే విఫలమవుతున్న విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను ఎందుకు పదవి నుంచి తొలగించడం లేదు? ఈ ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. వరుస పేపర్ లీక్‌ల పట్ల కేంద్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరి తగదంటూ ఆయన హితవు పలికారు.

## వడగాల్పులకు 3,000 కోళ్లు బలి.. పిడుగుపాటుకు యువకుడు, 30 గొర్రెల మృతి

మొదటి పేజి తరువాయి

మూగజీవాలు బలయ్యాయి. శనివారం ఆదిలాబాద్ జిల్లా బోరాజ్‌లో రాష్ట్రంలోనే అత్యధికంగా 44.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ 42-43 డిగ్రీల ఉష్ణోగ్రతలతో నగరం నిప్పుల కొలిమిలా మారింది. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2-3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ ఎండల తీవ్రతకు వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని ఓ కోళ్లఫారంలో సుమారు 3,000 కోళ్లు మృత్యువాత పడ్డాయి. మరోవైపు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం బీభత్సం సృష్టించింది. మార్కెట్ యార్డుల్లోని ధాన్యం రాశులు తడిసి నీటిలో కొట్టుకుపోయాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో పొలంలో పంటను కాపాడుకునే ప్రయత్నంలో పిడుగుపాటుకు గుర్రై నగేష్ (26) అనే యువకుడు మరణించాడు. కొల్లాపూర్ మండలంలో మరో ఘటనలో పిడుగుపాటుకు 30 గొర్రెలు బలయ్యాయి. కాగా, నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల్లోకి ప్రవేశించాయని, మే 26వ తేదీకి అటుఇటుగా కేరళను తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలోని అల్పపీడనం బలహీనపడిందని, ఆదివారం రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురవొచ్చని పేర్కొంది.

## బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడం దేశానికే అవమానం: కేటీఆర్

అమరావతి: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఆయన ఈ విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని చూశాయని విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. దేశ చరిత్రలో బహుశా మొదటిసారి ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు 9 రోజుల పాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసి కేసును నీరుగార్చాలని చూశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమైన పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికే గాక దేశానికే అవమానమని మండిపడ్డారు.

## వితంతువులకు శుభవార్త.. ఏపీలో జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

అమరావతి: రాష్ట్రంలోని వితంతువులకు ఏపీలోని కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12వ తేదీ నుంచి కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులు త్వరలోనే ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల అనేక రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## ఆ ఆరు రోజులు తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

అమరావతి/హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండలు దంచికొట్టనున్నాయి. రానున్న వారం రోజుల పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 19 నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజుల పాటు భానుడి ప్రతాపం చుక్కలు చూపించనుందని, బలమైన వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ రోజుల్లో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటి రికార్డు స్థాయిలో నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం, ఈ ఆరు రోజుల్లో వడగాల్పుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండనుంది. దీనివల్ల వడదెబ్బ తగిలి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రధానంగా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని స్పష్టం చేశారు. బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా తాగునీటి బాటిల్‌ను వెంట ఉంచుకోవాలని, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఈ కాలంలో ఎండకు దూరంగా, సురక్షితమైన ప్రదేశాల్లోనే ఉండటం శ్రేయస్కరం.

## శాంతి చర్చలు.. ఇరాన్ ముందు అమెరికా ఐదు కఠిన షరతులు

ఢిల్లీ: ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చల్లో అమెరికా ఐదు కఠిన షరతులు విధించింది. ఇప్పటి వరకు ఇరాన్‌కు జరిగిన నష్టాలకు ఎలాంటి పరిహారం చెల్లించే ప్రసక్తి లేదని తేల్చి చెప్పింది. ఈ మేరకు ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ఓ నివేదికను విడుదల చేసింది. ఇరాన్ తన వద్ద ఉన్న 400 కిలోల శుద్ధిచేసిన యురేనియంను తమకు అప్పగించాలని అమెరికా డిమాండ్ చేసింది. అలాగే ఇరాన్‌లోని అణు కేంద్రాల్లో కేవలం ఒక్కదానికి మాత్రమే అనుమతి ఇస్తామని పేర్కొంది. విదేశాల్లో స్తంభించిపోయిన ఇరాన్ ఆస్తుల్లో కనీసం 25 శాతాన్ని కూడా విడుదల చేయబోమని తెలిపింది. వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణల ముగింపు ఈ చర్చల పురోగతిపైనే ఆధారపడి ఉంటుందని అమెరికా లింక్ పెట్టింది. ఈ ఐదు షరతులకు ఇరాన్ అంగీకరించినా అమెరికా, ఇజ్రాయెల్ నుంచి ముప్పు అలాగే కొనసాగుతుందని వైనెట్ న్యూస్ అభిప్రాయపడింది. మరోవైపు ఇరాన్ కూడా చర్చల కోసం ఐదు షరతులను విధించింది. ముఖ్యంగా లెబనాన్‌లో ఘర్షణలు ఆపాలని, తమపై ఆంక్షలు ఎత్తివేయాలని, స్తంభించిన నిధులను విడుదల చేయాలని కోరింది. యుద్ధ నష్టపరిహారంతో పాటు హర్మూజ్ జలసంధిపై తమ సార్వభౌమాధికారాన్ని గుర్తించాలని డిమాండ్ చేసింది.

## భారత్ చేతిలో కిల్లర్ మిస్సైల్... చైనా నౌక ఫ్యుజియాన్ ను నిమిషాల్లో ధ్వంసం చేయగలదు!

ఢిల్లీ: రక్షణ రంగంలో స్వయం సమృద్ధి దిశగా భారత్ మరో భారీ ముందడుగు వేసింది. శత్రు దేశాల భారీ యుద్ధ నౌకలను, ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్లను సైతం సముద్రంలోనే జలసమాధి చేయగల అత్యంత శక్తివంతమైన హైపర్‌సోనిక్ క్షిపణిని అభివృద్ధి చేసింది. దీనిని 'ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కిల్లర్'గా అభివర్ణిస్తున్నారు. హిందూ మహాసముద్రంలో చైనా కదలికలకు చెక్ పెట్టేలా దీనిని రూపొందించడం విశేషం. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ఈ లాంగ్ రేంజ్ యాంటీ-షిప్ హైపర్‌సోనిక్ మిస్సైల్ (ఎల్ఆర్-ఏఎస్ హెచ్ఎం)ను దేశీయంగా అభివృద్ధి చేసింది. ఇది సుమారు 1,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. గంటకు దాదాపు 12,000 కిలోమీటర్ల (మాక్ 8 నుంచి 10) అసాధారణ వేగంతో ప్రయాణించడం దీని అతిపెద్ద బలం. ఈ వేగం కారణంగా శత్రువుల ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు దీనిని గుర్తించి అడ్డుకోవడం దాదాపు అసాధ్యం. ఒక వేళ రాడార్ పై కనిపించినా, శత్రు దేశాలు స్పందించేలోపే లక్ష్యాన్ని ఛేదించగల సామర్థ్యం ఆ మిస్సైల్ సొంతం. ఇది 1500 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 7 నిమిషాల 30 సెకన్లలోనే చేరుకుంటుంది అంటే దీని సత్తా ఏంటో అర్థమవుతుంది. చైనా నిర్మించిన అత్యాధునిక 'ఫ్యుజియాన్' విమాన వాహక నౌకను కూడా ఇది నిమిషాల్లో ధ్వంసం చేయగలదని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఈ క్షిపణి, భారత నౌకాదళంతో యూజర్ ట్రయల్స్‌కు సిద్ధమవుతోంది. ఇటీవల ఒడిశా తీరంలో జరిపిన పరీక్షలు విజయవంతమయ్యాయి. 2027-28 మధ్యలో తుది ట్రయల్స్ ప్రారంభించి, 2029-30 నాటికి పూర్తిస్థాయిలో నౌకాదళంలోకి ప్రవేశపెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యంలో భాగంగా రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్టు ఓ కీలక మైలురాయిగా నిలవనుంది. ఈ క్షిపణి వ్యవస్థ అందుబాటులోకి వస్తే హిందూ మహాసముద్రంలో భారత భద్రతా సామర్థ్యం, నిరోధక శక్తి కొత్త శిఖరాలకు చేరుకుంటాయి. సముద్ర తీర ప్రాంత రక్షణ మరింత పటిష్ఠం కానుంది.

## ఆ ఒప్పందం జరిగితేనే భారత్‌తో బంధం.. బంగ్లాదేశ్ కొత్త మెలిక!

ఢిల్లీ: భారత్‌తో సంబంధాలు కొనసాగడం గంగా నది నీటి పంపకాల ఒప్పందంపైనే ఆధారపడి ఉంటుందంటూ బంగ్లాదేశ్ కొత్త మెలిక పెట్టింది. ఈ మేరకు బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. తమ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా కొత్త ఒప్పందం కోసం చర్చలు జరపాలని భారత్‌ను డిమాండ్ చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఇండో-బంగ్లాదేశ్ గంగా నది నీటి ఒప్పందం 1996లో జరిగింది. అప్పటి ప్రధాని షేక్ హసీనా హయాంలో కుదిరిన ఈ డీల్ ఈ ఏడాది డిసెంబర్‌తో ముగియనుంది. కొత్త ఒప్పందం కుదిరే వరకు పాత ఏర్పాట్లే కొనసాగాలని బంగ్లాదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి మీర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగీర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో జరిగే నీటి ఒప్పందాలకు కాల పరిమితి ఉండొద్దని ఆలంగీర్ షరతు విధించారు. గంగా నదిని బంగ్లాదేశ్‌లో పద్మా నదిగా పిలుస్తారు. అక్కడి వ్యవసాయం, పర్యావరణం, తాగునీటి వ్యవస్థలకు ఈ నది ఎంతో కీలకం. బంగ్లాదేశ్‌లోని మూడో వంతు జనాభా జీవనోపాధి కోసం ఈ నదిపైనే ఆధారపడుతున్నారు. ఫరక్కా బ్యారేజ్ వల్ల తమకు ఎండాకాలంలో నీటి ప్రవాహం తగ్గిపోతోందని బంగ్లాదేశ్ తెలిపింది. దీనివల్ల నదుల్లో ఉప్పునీరు చేరి పంటలు దెబ్బతింటున్నాయని వాదిస్తోంది. మరోవైపు కోల్‌కతా పోర్టు రక్షణ కోసమే ఫరక్కా బ్యారేజ్ నిర్మించినట్లు భారత్ మొదటి నుంచి చెప్తోంది. ఈ ఇబ్బందులను అధిగమించే పేరిట బంగ్లాదేశ్ పద్మా నదిపై ఓ మెగా బ్యారేజ్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. ఇది 2033 నాటికి పూర్తి చేయాలని ప్రధాని తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని కమిటీ నిర్ణయించింది. ఈ బ్యారేజ్ నిర్మాణంపై భారత్‌తో సంప్రదింపులు జరపాల్సిన అవసరం లేదని బంగ్లాదేశ్ ఏకపక్షంగా నిర్ణయించింది. మరోవైపు తీస్తా నది నీటి ఒప్పందంపై పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీరును కూడా బీఎన్‌పీ నేతలు ఇటీవల విమర్శించారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. సువేందు అధికారి నాయకత్వంలో చర్చలు మళ్లీ మొదలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నీటి సమస్యల పరిష్కారానికి ఇప్పటికే ఇరు దేశాల మధ్య ప్రత్యేక వేదికలు ఉన్నాయని భారత్ ప్రకటించింది. రెండు దేశాల మధ్య ప్రవహించే 54 నదులపై క్రమబద్ధంగా చర్చలు జరుగుతున్నాయని విదేశాంగ శాఖ తెలిపింది. ఇరు దేశాల ప్రతినిధులు నిరంతరం సమావేశమవుతూనే ఉన్నారని స్పష్టం చేసింది.

## తాళ్ల రామడుగుకు ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )-- నిజామాబాద్ డిపో అధికారుల నిర్లక్ష్యంపై ప్రయాణికుల ఆగ్రహం సమయపాలన లేక ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, విద్యార్థులుసిరికొండ (తాళ్ల రామడుగు), మే 17:నిజామాబాద్ జిల్లా కేంద్రం నుండి సుమారు 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాళ్ల రామడుగు గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు సక్రమంగా నడవకపోవడంపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ గ్రామానికి రోజుకు రెండు ట్రిప్పుల చొప్పున బస్సు సర్వీసును నిరంతరాయంగా నడిపేవారని, అయితే ప్రస్తుతం డిపో అధికారులకు ఇష్టం వచ్చినట్లుగా బస్సులను నడుపుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామం నుండి వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారికి, అత్యవసర వైద్య సేవల కోసం పట్టణాలకు వెళ్లే వృద్ధులకు, అలాగే పాఠశాలలు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు బస్సు టైమింగ్స్ ఎంతగానో ఉపయోగపడేవి. కానీ, ఇప్పుడు బస్సు ఏ సమయానికి వస్తుందో, అసలు రోజు వస్తుందో లేదో తెలియని పరిస్థితి నెలకొన్నది నిజామాబాద్ నుండి వచ్చేసమయంలో తాళ్ళ రామడుగు వచ్చేది సిరికొండ వెళ్లి మళ్లి రిటర్న్ జిల్లా కేంద్రం నిజామాబాద్ వెళ్ళటానికి వచ్చేది కానీ ఇప్పుడు నిజామాబాద్ వెళ్ళేటప్పుడు మాత్రమే వస్తుంది బస్సు ఎప్పుడు వస్తుందో తెలియకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనివల్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు. డిపో మేనేజర్ గారు స్పందించాలి: రోజువారీ ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, నిజామాబాద్ డిపో మేనేజర్ (ఐవీ) గారు వెంటనే ఈ సమస్యపై స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గతంలో లాగే రోజుకు రెండు ట్రిప్పులు, అదీ ప్రయాణికులకు వీలైన సరైన సమయాల్లో (ఉదయం, సాయంత్రం) బస్సు నడిచేలా చర్యలు తీసుకోవాలని తాళ్ల రామడుగు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. లేనిపక్షంలో డిపో అధికారుల తీరుపై నిరసనలు చేపట్టక తప్పదని హెచ్చరిస్తున్నారు.

## గంజాయి వద్దు - క్రీడలే ముద్దు



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )యువత గంజాయిని వదిలి... మైదానాన్ని చేరాలి: ప్రారంభోత్సవంలో పిలుపు యువత చెడు వ్యసనాలకు, గంజాయి వంటి మహమ్మారికి దూరంగా ఉండి, క్రీడల వైపు అడుగులు వేయాలనే గొప్ప నినాదంతో సిరికొండ మండల కేంద్రంలో సిరికొండ ప్రీమియర్ లీగ్ (ఎస్పీఎల్) క్రికెట్ టోర్నమెంట్ అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను సిఐ బిక్షపతి గారు, ఎస్ఐ రామకృష్ణ గారు ముఖ్య అతిథులుగా హాజరై టాస్ వేసి, బ్యాటింగ్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ బిక్షపతి గారు మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. నేటి యువత గంజాయి వంటి వ్యసనాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, "గంజాయిని వదిలి-మైదానాన్ని చేరాలి" అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఎస్ఐ రామకృష్ణ గారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. ఈ మెగా టోర్నమెంట్ లో 8 జట్లు పాల్గొంటున్నాయి గెలిచిన జట్లటు నగతూ తో పాటు ప్రోత్సాహక బహుమతులు ఇస్తున్నామని నిర్వాహకులు తెలిపారు హాజరైన ప్రముఖులు:?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ జిల్లా నాయకులు ఉమ్మాజీ నరేష్, స్థానిక సర్పంచ్ మల్లెల సాయి చరణ్, ఉపసర్పంచ్ గ్యామా శోభన్, ఎస్పీఎల్ (ఎస్పీఎల్) నిర్వాహకులు, స్థానిక నాయకులు, క్రీడాకారులు మరియు క్రికెట్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

## జిల్లా టాపర్ అమీనా కు ఘన సత్కారం




కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ కేశంపేట పాఠశాలకు చెందిన ఎస్ఎస్సీ జిల్లా టాపర్ అమీనా కు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఘన సత్కారం లభించింది. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి ఐఏఎస్ అమీనా ను ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదల, కృషితో ఉన్నత ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. అమీనా సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం మరియు విద్యార్థుల కష్టపాటు కలిసి విజయానికి మార్గం చూపుతాయని తెలిపారు.అమీనా విజయానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులను కూడా అధికారులు అభినందించారు. ఈ సత్కార కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అమీనా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకొని పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## జ్ఞాన తెలంగాణ లక్ష్యమే విద్యా వారోత్సవాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా కళాశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు జరుపుకున్న విద్యా వారోత్సవాల లక్ష్యం జ్ఞాన రైజింగ్ తెలంగాణ లక్ష్యం లో భాగంగా విభిన్నమైన శైలిలో జరిగాయని ఎస్ఆర్ బిజి ఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లా అన్నారు. ఆదివారం విద్యా వారోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన క్రీడా సాంస్కృతికోత్సవంలో ఆయన సందేశాన్నిచ్చారు. ప్రతిరోజూ భిన్నంగా , జ్ఞాన వంతంగా వారోత్సవాలు , అధ్యాపకులకు, విద్యార్థులుకు ప్రేరణగా నిలిచాయని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి అన్ని విధాలుగా వారోత్సవాలు తోడ్పడతాయని ఆకాంక్షించారు .ఈసందర్భంగా జాతీయ రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతికోత్సవంలో విద్యార్థులు నృత్యాలతో అలరించారు. అధ్యాపకులు స్ఫూర్తివంతమైన గీతాలను



ఆలపించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏఎల్ఎన్ శాస్త్రి, డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.వెంకన్న, ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సునంద , కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ బి.కవిత, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎం.పిచ్చయ్య, డాక్టర్ ధర్మయ్య, ఎన్.సి.సి ఆఫీసర్ డాక్టర్ ఓంకార్ వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం మహిళా కళాశాలలో ఘనంగా ముగిసిన విద్యా వారోత్సవాలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు జరిగిన విద్యా వారోత్సవాలు 17వ తేదీన సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి. విద్యార్థినులు జానపద నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది సైతం నృత్యం లో పాల్గొనడం విశేషం. రాణి రుద్రమదేవి ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి కూడా కొద్దిసేపు తన నృత్యం తో ఆకట్టుకున్నారు. విద్యా వారోత్సవాలను విజయవంతం చేసినందుకు సిబ్బందిని, విద్యార్థినులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎ.జె. రామారావు, డాక్టర్ రవిశంకర్, ప్రొఫెసర్ బొండ్యాలు, ప్రొఫెసర్ రమేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పెరిగిన ఆటో ధరలు - పరేషాన్ అవుతున్న ప్రయాణికులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంతో ఖమ్మం నగరంలో గతంలో ఉన్న సర్వీస్ చార్జి ని 20 రూపాయలు నుండి 30 రూపాయలకు ఆటో చార్జీలను పెంచడం జరిగింది. డీజిల్, పెట్రోల్ ధరలు లీటర్ కు మూడు రూపాయలు పెంచితే ఆటో ఛార్జి అమాంతంగా పది రూపాయలు పెంచడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని మూలంగా ప్రయాణికులు అతి తక్కువ రేట్లతో గమ్యస్థానానికి చేర్చి రాపిడో సర్వీసులను ఆశ్రయిస్తున్నారు. రాపిడో ఇతర సర్వీస్ వల్ల సాధారణ ఆటో నడిపే వారికి గతంలోనే కొంత మేర దెబ్బ తగిలింది. దీని మూలంగా సాధారణ ఆటోలు నడిపే వారికి మరింత దెబ్బ తగిలే ప్రమాదం లేకపోలేదు. అతి తక్కువ సర్వీసులకు వచ్చే రాపిడో ఇతర సర్వీ సులను ఆశ్రయించి అవకాశం లేక పోలేదు. ఇది ఇలా ఉంటే ప్రయాణికులు వేచి చూడాల్సిన అంశం. కొందరు ఆటో డ్రైవర్ లే 30 వసూలు చేస్తున్నారా లేదా ఇది ఆటో యూనియన్ల నిర్ణయమా తెలియాల్సి ఉంది. ఏమైనాప్పటికీ ప్రయాణికులపై అదనపు ఆటో చార్జీల భారం పడుతుండటంలో సందేహం లేదు.- కమర్షియల్ గ్యాస్ రేట్ పెరగడంతో అదనపు భారం కమర్షియల్ గ్యాస్ రేట్ పెరగటంతో చిరు వ్యాపారులు చేసుకుని జీవించే వారికి అదనపు భారం పడింది. చిన్న, చిన్న హోటల్స్ నిర్వహించే ఆర్థిక భారం పడటంతో వారు టిఫిన్ ధరలను స్వల్పంగా పెంచారు. కొన్నిచోట్ల భోజన రేట్లు కూడా కొంతమేర పెంచడం జరిగింది. కర్రీ పాయింట్ సెంటర్ లలో సైతం అమాంతంగా కొన్నిచోట్ల ధరలను పెంచడం జరిగింది. అమాంతంగా సుమారు వెయ్యి రూపాయల వరకు కమర్షియల్ గ్యాస్ రేటు పెంచడం చిరు వ్యాపారులకు ఈ భారం కష్టతరం అని చెప్పవచ్చు. దీని మూలంగా ప్రజలకు అదనపు భారం పడుతుందని చెప్పవచ్చు.

## దివంగత సముద్రాలకు ఘన నివాళులు అర్పించిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర, ఆకుల గాంధీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సముద్రాల శ్రీనివాసరావు తండ్రి సూర్యనారాయణ పార్థివదేహాన్ని ఆదివారం సందర్శించి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం,ప్రముఖులు పొదిల రవికుమార్, కొత్త సీతారాములు,శెట్టి రంగారావు, మదూరు పూర్ణచందర్ రావు, ఆకుతోట రాజశేఖర్ తదితరులు ఘనంగా నివాళులర్పించారు.శనివారం సాయంత్రం ఆయన మృతి చెందినట్లు తెలియగానే త్రీ టౌన్ గ్రేన్ మార్కెట్ ప్రాంతంలో ఉన్న నివాసానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలదండలు వేసి,పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. దివంగత సూర్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు, ఆయన కుమారులు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కేంద్రం పెంచిన చమురు ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి ) పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలపై బగ్గుమన్న ప్రజా సంఘాలు కేంద్రం పెంచిన చమురు ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలపై బగ్గుమన్న ప్రజా సంఘాలు సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ ఆధ్వర్యంలో సిరికొండ తెలంగాణ చౌరస్తా లో నిరసన చేపట్టి, మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారులి ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్ రమేష్ మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 5 రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు మే 15ఉదయం 6 గంటలకు సామాన్యుడు నిద్రలేచేసరికి భారీగా పెట్రోల్, డీజిల్ పై,, 3.. రూపాయలు పెంచి అమల్లోకి తెచ్చి వాహనదారులకు భారీ షాక్ ఇచ్చినది .ఆయిల్ కంపెనీలు పశ్చిమాసియా యుద్ధం సంక్షోభం నేపథ్యం.. హార్మోజ్ జల సంధి మూసివేత కారణాలు చెబుతున్నప్పటికీ,, 2014లో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో కి వచ్చేనాటికి లీటరు పెట్రోలు 70 రూపాయలు ఉండగా.. 2026 నాటికి 114 రూపాయలకు,, డీజిల్ 60 రూపాయలు ఉండగా.. 98 రూపాయలకు పెంచి,, ఈ 12 సంవత్సరాల కాలంలో 25.30 కోట్ల రూపాయలు భారత దేశ ప్రజలపై భారం వేసింది. 145 కోట్ల ప్రజలపై, వ్యవసాయ రంగం, రవాణా, తదితర రంగాలపై ఆర్థిక భారం మోపి నిత్యావసర ధరలు మరింత పెరగడానికి దోహదం చేసి సామాన్యుడి జీవితం ఖరీదుగా మారిన పరిస్థితి. యుద్ధం రాక మునుపు అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్.. రష్యా వద్ద ముడిచమురు కొనవద్దని నిర్బంధ ఆంక్షలు వేసి, దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగేటట్లు వ్యవహరించిన ట్రంప్ పై..మోడీ మౌనం దేనికి సంకేతాలు అర్థం చేసుకోవాలి. ట్రంప్ నిర్బంధ ఆదేశాలతో చమురు దిగుమతి వలన భారత దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టి.. ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపి.. రానున్న కాలంలో పాకిస్తాన్ లాంటి ఆర్థిక పరిస్థితి రావచ్చని నిపుణులు సూచిస్తున్నారు.దీని వలన నిత్యావసర ధరలు మరింత పెరగడానికి దోహదపడతాయి .. , నరేంద్ర మోడీ వేసిన పన్నుల భారాన్ని రద్దు చేయాలని, ప్రజలంతా వ్యతిరేకించాలని , . పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఉద్యమాలను ఉద్రుక్తం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, ఎం సాయిరెడ్డి, మండల నాయకులు ఇ రమేష్, బి సర్పంచ్, గ్యామ గంగారాం, బి తిరుపతి, ఎల్.గోపి, ఎస్ అక్షయ్, ఎన్ చిన్నరాజన్న , గొర్రె రాజేశ్వర్, బి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు ఘన ముగింపు



వికారాబాద్ మే 17 నేటి శుభోదయ :వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విద్యా వారోత్సవాలు ఏడవ రోజు అత్యంత ఘనంగా ముగిశాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి కార్యక్రమాన్ని ప్రతిరోజు ప్రణాళికాబద్ధంగా విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పీవీ గీతా లక్ష్మీ పట్నాయక్ తెలిపారు.విద్యా వారోత్సవాల ముగింపు సందర్భంగా కళాశాల అభివృద్ధికి విశేషంగా సహకరించిన దాతలను సన్మానించడం జరిగింది. కళాశాల అభివృద్ధికి తోడ్పడిన ప్రతి దాతకు, విద్యార్థులకు, అధ్యాపక బృందానికి మరియు పాత్రికేయులకు ప్రిన్సిపాల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధికి సహకరించిన దాతలు వీ శ్రీధర్ రెడ్డి, హర్ష కన్సల్టింగ్ ఇంజనీర్లు ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్, శ్రీదేవి క్లాత్ స్టోర్ శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ జై దుపల్లి మురళి పాల్గొన్నారు. కళాశాల అధ్యాపక బృందం మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఉద్యమకారుల గుర్తింపుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు హర్షణీయం

### సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలంగాణ ఉద్యమకారులు......



మల్కాజిగిరి, మే 17:తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తూ మల్కాజిగిరిలోని ఆనంద్‌బాగ్ మైనంపల్లి క్యాంపు కార్యాలయంలో ఉద్యమకారులు గుండా నిరంజన్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. ఉద్యమకారులను గుర్తించేందుకు తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 679 ప్రకారం ప్రభుత్వ సలహాదారు కేకే కమిటీని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు.మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హనుమంత రావు గతంలోనే ఉద్యమకారులను గుర్తించి వారికి అండగా నిలిచారని కొనియాడారు. ఉద్యమకారుల అవసరాలను గుర్తిస్తూ, ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకునే నాయకుడిగా మైనంపల్లి ముందుంటారని తెలిపారు. గత ఏడాదిలోనే కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఉద్యమకారుల వివరాలను సేకరించి, ఉద్యమంతో పాటు పార్టీ కోసం కృషి చేస్తున్న వారి జాబితాను పార్టీ అధిష్టానానికి పంపినట్లు వెల్లడించారు.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించే కమిటీ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిరిగిరి నర్సింగ్‌రావు, సంతోష్ రాందాస్, నయీంఖాన్, మోతే సాయికుమార్, పార్థసారథి, ములుగు శ్రీనివాస్, కుమార్, రాగం రాజు, గడ్డం నరేష్, అరుణ్‌కుమార్, కార్తీక్, గఫూర్, రాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ నిర్లక్ష్యంతో విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలల నిర్వహణ!

### -స్పందించని విద్యాశాఖ అధికారులు! -హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్



నేటిశుభోదయ:తలకొండపల్లి జిల్లాలో విద్యాశాఖ నిర్లక్ష్యంతో విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలల నిర్వహణ!స్పందించని విద్యాశాఖ అధికారులు!హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలంగౌడ్ ప్రభుత్వంపై మండిపడ్డారు.ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించకుండా ఇష్టానుసారంగా ప్రైవేటు పాఠశాలలు నిర్వహిస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు భద్రత పరమైన రక్షణ,పోలీస్ మరియు అగ్నిమాపక సేవల శాఖలు సూచించిన ట్రాఫిక్ మరియు భద్రత మార్గదర్శకాలను,పారిశుద్ధ్య సౌకర్యాలు,త్రాగునీరు,ఫర్నిచర్, ప్రయోగశాల,ఆటస్థలం,విద్యా బోధన సిబ్బందిని మరియు ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాల నిర్వహణ, విశాలమైన తరగతి గదుల ఏర్పాటు,విద్యార్థుల యొక్క మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజపరిచే విధంగా ఆటస్థల నిర్మాణం,పాఠశాలల్లో తగినన్ని పరిశుభ్రమైన మూత్రశాలలు,మొదలగునవి ప్రైవేటు పాఠశాలల్లో లేకపోవడం పెద్ద సమస్యగా ఉంది.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి హక్కులకు ఆటంకం కలగకుండా ప్రభుత్వ మారదర్శకాలను అనుసరించని ప్రైవేటు పాఠశాలల పైన చట్టపరమైన చర్యలు తీసుకొని పాఠశాల యొక్క గుర్తింపును రద్దు చేయాలని శ్రీశైలం తెలిపారు.

## జడ్ స్పీడ్ తో మధిర, వైరా నది రిటైండింగ్ వాల్ నిర్మాణ పనులు

### - మధిరకు మరింత గా ప్రతిష్టంగా మారబోతున్న మధిర - వైరా నది రిటైండింగ్ వాల్-- హార్షం వ్యక్తం చేస్తూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలుపుతున్న మధిర పట్టణ వాసులు



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తో పాటుగా ముఖ్యమైన పదవులు పొందిన మధిర అభివృద్ధి ప్రదాత మల్లు భట్టి విక్రమార్క వారు భవిష్యత్ తరాల ప్రశాంతమైన మధిరను అందించే దిశగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో వైరా నది నుండి మధిరకు వరద ముప్పు రాకూడదని వైరా నది కి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నిధులను మంజూరు చేసి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడంపై మధిర పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలను తెలుపుతున్నారు. వైరా నది రిటైనింగ్ వాల్ నిర్మించడం వల్ల నది పరిసర ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయి. ఇప్పటికే రాష్ట్రంలో ఎక్కడా లేనంతగా మధిర, మధిర నియోజకవర్గం లో అభివృద్ధి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో పరుగులు పెడుతుంది. అనేకమైన ఇరిగేషన్, లింక్ రోడ్లు, డొంక రోడ్లు, మధిర ఔటర్ రింగ్ రోడ్డు, డంపింగ్ యార్డ్, నూతన పార్కుల ఏర్పాటు, మహాప్రస్థానం, అండర్ డ్రైనేజ్, అండర్ కరెంట్ , నూతన బస్టాండ్, విద్యుత్ కార్యాలయం ఇలా అనేకమైన అభివృద్ధి నిర్మాణాలు నిర్వహిస్తూ మధిర అభివృద్ధికి కృషి చేస్తున్నారు విక్రమార్క. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ద్వారా మధిరలో ఇంత అభివృద్ధి జరగడం నిజంగా మధిర ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సారథ్యంలో మధిరలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా నిర్వహిస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మధిరకు భట్టి విక్రమార్క తోనే ఇంతటి ప్రాధాన్యత ఇవ్వడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. భవిష్యత్తులో మధిర ఇంకా మరింత అభివృద్ధి చెందాలని మధిర ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## ప్రయాణికుల కోసం బస్సులు ఏర్పాటు : ఆర్ ఎం సరిరాం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం – భద్రాచలం మార్గంలో నడుపబడుతున్న 07 డీలక్స్ బస్సులను ప్రయాణీకుల వరుస విజ్ఞప్తుల మేరకు ఈనెల 18 నుండి కేవలం 04 స్టేజీలలో మాత్రమే బస్సులు ఆగేలాగా అనగా, వైరా, ఏన్కూరు, కొత్తగూడెం, పాల్వంచ స్టేజ్ ల వద్ద మాత్రమే ఆగేలాగా సంబంధిత అధికారులకు అవసరమయిన ఆదేశాలను ఇచ్చినట్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజనల్ మేనేజర్ ఏ సరిరాం ఒక ప్రకటనలో తెలియజేశారు. తద్వారా, ప్రయాణీకులు తమ గమ్యస్థానాలకు మరింత వేగంగా చేరుకోవచ్చని తెలియజేస్తూ, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఖమ్మం నుండి 5:00, 6:00, 7:00, 8:00, 8:30, 9:30, 10:30, 12:00, 13:00, 14:00, 15:00, 15:30, 16:30, 17:30 మరియు, భద్రాచలం నుండి 5:00, 06:00, 7:00, 8:30, 9:30, 10:30, 11:30, 12:00, 13:00, 14:00, 15:30, 16:30, 17:30, 18:30. వరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు తన ధర్మపత్ని విజయలక్ష్మీ,కుమారులతో కలిసి పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మ అమ్మ వారికి ప్రత్యేక పూజలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, కుమారులు నిఖిల్ చంద్ర,నాగరాజు, బంధువులు తోట రమేష్,నానబాల హరీష్ లతో కలిసి ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో కొలువైన శ్రీతిరుపతమ్మ అమ్మ వారి ఆలయాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు దీపాలు వెలిగించి,తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గోవులకు మేత తినిపించారు. వేదపండితులు సాదరంగా ఆహ్వానించి రవిచంద్ర, నిఖిల్ చంద్ర, నాగరాజులను కండువాలతో సత్కరించి, విజయలక్ష్మీకి చీర,తీర్థ ప్రసాదాలు బహుకరించి, ఆశీర్వచనాలు పలికారు.



## సామజీక సేవలో మేటి ప్రసాద్స్ ఫౌండేషన్

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



మియాపూర్ నేటి శుభోదయ .. :మియాపూర్ కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలు చేపట్టిన ప్రసాద్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను కొనియాడిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆదివారం నాడు ఎస్ ఆర్ ఎస్టేట్స్ కమిటీ హాల్ లొ 16వ ఉచిత మెగా హెల్త్ క్యాంపు కార్యక్రమం ను ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు . ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ,డైరెక్టర్ రమాదేవి ,డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపులో ఏమ్ ఎల్ ఏ అరెకపూడి గాంధీ ప్రారంభించారు ఈ మేగా హెల్త్ క్యాంపులో అన్ని రకాల ఆరోగ్య పరిక్షలు ఈసీజీ,, 2 డి ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బిపి అడ్మిట్ , రక్త పరీక్షలు,అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు . ప్రసాద్స్ ఫౌండేషన్, మెడి కవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ సమాజ సేవ చేసేవారు ఇంట్లో కూర్చుని మాట్లాడటం కాదు ప్రజల లోకి వచ్చి సమాజ సేవ చేస్తున్న ప్రసాద్ ఫౌండేషన్ ఒకచక్కటి ఉదాహరణ అని వారి సేవలను కొనియాడారు .ఈ సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ వారు చేస్తున్నటువంటి సామాజిక కార్యక్రమాలు విద్యార్థులకు బుక్స్, అనాథాశ్రమాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ పంపిణీ , కరోనా సమయం లొ నిత్యావసర వస్తువులు, స్వైన్ ఫ్లూ మందులు, కరోనా వ్యాక్సిన్స్, మరియు స్కూల్లో ఉచిత ఎగ్జామ్ కిట్లు, మహిళా సాధికారత కోసం కుట్టు మిషన్ లు, వెట్ గ్రైండర్స్, తోపుడు బళ్లు, గొడుగులు, తోపుడు బళ్లకు సోలార్ లైట్స్, వంటి అనేక కార్యక్రమాలతో విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు .మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్నగర్ తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ ,ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ , సమ్మెట ప్రసాద్, స్వామి, డాక్టర్ రవి, ఫౌండేషన్ సభ్యులు వినోద్ చౌదరి, ఎంఆర్కె చౌదరి , శ్రీ కాంత్, శ్రీను చౌదరి, బాలు, చిన్నా,పెద్దబాబు , భాష , రవి, తులసి, యశ్వంత్,సుబ్బారావు, శ్రీనివాస్, ప్రసాద్, ఎస్ ఆర్ ఎస్టేట్స్ అసోసియేషన్ సభ్యులు, వెంకటేశ్వర్లు, బాబ్జీ, మూర్తి, శ్రీ రామ చంద్ర మూర్తి, సత్యనారాయణ, సాంబయ్య, నాని తదితర సభ్యులు పాల్గొన్నారు, పెద్ద సంఖ్య లొ మహిళలు , మరియు పురుషులు పాల్గొన్నారు. మొత్తం 312 మంది ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు. ఈ ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ , చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి, అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## సదానందం గౌడు కు గౌరవ డాక్టరేట్ పురస్కారం

–చెన్నై సిటీ లోని భారతీయ విద్యా భవన్ లో అందజేశారు

–ఆనందం వ్యక్తం చేసిన.అయిల్ సదానందం గౌడు




నేటిశుభోదయ: తలకొండపల్లి తెలంగాణ రాష్ట్రం, ఉమ్మడి పాలమూరు జిల్లా తలకొండపల్లి మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారులు, సామాజిక విద్యావేత్త అయిల్ సదానందం గౌడు గారికి యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ చే గౌరవ డాక్టరేట్ పురస్కారం చెన్నైలోని భారతీయ విద్యా భవన్ లో ఈరోజు ఉదయం11గంటలకు అందజేశారు.ఈ సందర్భంగా సదానందం గౌడు మాట్లాడుతూ 26 ఏండ్లుగా సామాజిక విద్యావేత్త గా అంకితభావంతో పని చేయడంతో గౌరవ డాక్టరేట్ పురస్కారం అందజేశారు.డాక్టరేట్ పురస్కారం నాలో మరింత భాద్యత ను పెంచిందన్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లా, కల్వకుర్తి నియోజకవర్గం , తలకొండపల్లి మండలం, చెన్నంపల్లి గ్రామంలో నిరుపేద రైతు కుటుంబంలో అయిల్ యాదయ్య గౌడు,చెంద్రమ్మ దంపతులకు సదానందం గౌడు జన్మించారు.ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నాగాని చిన్న వయసులో చక్కగా చదువుకొని ప్రసిద్ధ ఉస్మానియా యూనివర్సిటీలో పీూ,వీూష్ట్రఅశ్రీ,దీ.జు.ు,ాజు ఫస్టు క్లాసులో పట్టా పొందారు.విద్యా రంగంలో గత 26ఏండ్లుగా లెక్చరర్ గా వారు చేసిన సేవలు ,పర్యావరణ పరిరక్షణకై చేసిన కృషి, సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు అందజేశారని పేర్కొన్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ,సామాజిక విద్యావేత్త , పర్యావరణ పరిరక్షకులు, ఉత్తమ లెక్చరర్ అవార్డు గ్రహీత అయిల్ సదానందం గౌడు నిరంతరం విద్యార్థుల్లో జ్ఞానాన్ని వెలికితీయడం అవినీతికి వ్యతిరేకంగా పోరాటం,సామాజిక న్యాయం కోసం చేసిన ప్రయత్నాలు గౌరవ డాక్టరేట్ పురస్కారం అందజేయడం జీవితంలో ఎంతో ఆనందాన్ని కల్గించిందన్నారు.విద్య బోధించడం నా హాబీ, సమస్యలపై ఉద్యమించడం నా నైజం ,పర్యావరణ పరిరక్షణ నా బాధ్యతలి అని సదానందం గౌడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా యూనివర్సిటీ వైస్ చాన్సులర్ అమృతవల్లి ,మద్రాస్ హైకోర్టు జడ్జి వెంకటేశన్ , యునైటెడ్ అమేరికన్ యూనివర్సిటీ జైంట్ డైరెక్టర్ గౌని నర్సింహ్మ గౌడ్,తమిళనాడు రిటైర్డ్ డిజిపి రామకృష్ణన్ హాజరు అయినారు.

# హామీల అమలుకు పోరాట కార్యాచరణ

గ్రామస్థాయి నుంచి సంఘ నిర్మాణం- న్ఎఫ్ఐడబ్ల్యూ

జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా నీరజ, లతాదేవి



ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ అనుబంధం) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బత్తినేని నీరజ, ఏపూరి లతాదేవి లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి దశల వారీగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. వైరాలో జరిగిన మహిళా సమాఖ్య 22వ మహాసభ నిర్ణయాలు, తీర్మానాలను నూతన కమిటీ ఎన్నిక వివరాలను ఆదివారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మహాసభకు 20 మండలాలు, ఐదు మున్సిపాలిటీలు, కార్పోరేషన్ ల నుంచి ప్రాతినిథ్యం వహిస్తూ 500 మంది ప్రతినిధులు హాజరైనట్లు నీరజ, లతాదేవి లు తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించడం జరిగిందని సమస్యలకు సంబంధించి 14 తీర్మానాలను ఆమోదించడం జరిగిందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మహిళలకు పలు హామీలు ఇచ్చిందని, కేవలం ఉచిత బస్సు మినహా మిగిలిన ఏ హామీని నెరవేర్చలేదని నీరజ, లతాదేవి లు తెలిపారు. తులం బంగారం, మహిళలకు రూ.2,500 ప్రతి నెల ఖాతాల్లో జమ చేయడం, విద్యార్థులకు స్కూటీలు పంపిణీ తదితర పథకాలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన బాట పట్టక తప్పదని వారు హెచ్చరించారు. కేంద్రం గ్యాస్, పెట్రో ధరలను పెంచడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు పెనుభారంగా మారిందని పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### నూతన కమిటీ ఎన్నిక

మహిళా సమాఖ్య 22వ మహాసభలో 72 మందితో జిల్లా కౌన్సిల్ ను, 22 మందితో కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నట్లు నీరజ, లతాదేవి లు తెలిపారు. అధ్యక్షురాలిగా బత్తినేని నీరజ, కార్య నిర్వాహక అధ్యక్షురాలిగా సిహెచ్ సీతామహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఏపూరి లతాదేవి, ఉపాధ్యక్షులుగా నల్లమోతు శైలజ, సుశీల, జమ్ముల లక్ష్మి, పుచ్చకాయల శ్రీదేవి, ఓరుగంటి ప్రమీల, కూచిపూడి ఉమ, ఖాజాబీ, నాగటి తిరుపతమ్మ, మచ్చా పద్మ, కొమ్మినేని సుజాత, కోరం కాటమ్మ లు ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దండి శ్రీజ, లోకేష్, కార్యదర్శులుగా మందడపు రాణి, కర్నాటి నళిని, అనంతుల శారద, గునగంటి సరోజిని, మెల్లచెరువు లలిత, పావులూరి శ్రీలత, యంగల కృష్ణవేణి, ఎస్ కె బేగం లు ఎన్నిక కాగా కోశాధికారిగా రంజాన్ బీ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలోమహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు పోటు కళావతి, నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, దండి శ్రీజ లోకేష్, మహిళా సమాఖ్య నిర్మాణ బాధ్యులు దొండపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు తక్షణ పరిష్కారం కావాలి

-- వికార్‌బాద్ మహాసభలో తీర్మానాలు

టిడబ్ల్యూజేఎఫ్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ అధ్యక్షులుగా టి. రామచందర్ కార్యదర్శి గా ఎమ్ డి షఫీ. పాధ్యక్షులుగా ఎ ఆనంద్ కోశాధికారిగా బి. ప్రశాంత్ కుమార్



వికారాబాద్ మే 17 నేటి శుభోదయ: జర్నలిస్టులు ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న కీలక వర్గమని, వారి సంక్షేమానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య అన్నారు. వికార్‌బాద్ జిల్లాలో నిర్వహించిన మహాసభలో ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా



పెండింగ్‌లో ఉన్న సమస్యల వల్ల జర్నలిస్టులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలుగా గుర్తింపు కార్డులు లేక జర్నలిస్టులు అనేక కష్టాలు పడ్డారని, ఇప్పుడు గుర్తింపు కార్డులు మరియు ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ ప్రారంభమవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ చర్యకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన కార్మిక చట్టాలలో వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలు కూడా ఉండడం ఆందోళనకరమని ఆయన గుర్తుచేశారు. ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియలో జర్నలిస్టు సంఘాల అభిప్రాయం తీసుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో మహిళా జర్నలిస్టుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని, వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం అత్యవసరమని అన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పని ముగించుకొని ఇంటికి చేరే వరకు భద్రతతో కూడిన రవాణా సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న నూతన ఆరోగ్య కార్డు పథకాన్ని జర్నలిస్టులకు కూడా వర్తింప చేయాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలను ఆలస్యం లేకుండా అమల్లోకి తీసుకురావాలని సూచించారు. జర్నలిస్టుల స్వేచ్ఛను కాపాడడం ప్రజాస్వామ్య బలానికి అవసరమని పేర్కొంటూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ మహాసభకు సీనియర్ జర్నలిస్టు మహ్మద్ షఫీ అధ్యక్షత వహించారు. భారీ సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు. ఎం. రవీందర్, సంజీవ, రాంచందర్, వెంకట్ రాంరెడ్డి తదితరులు హాజరయ్యారు. సమావేశంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన కీలక తీర్మానాలు ఆమోదించారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, గుర్తింపు కార్డులు మరియు ఆరోగ్య కార్డుల మంజూరు ప్రక్రియను వెంటనే వేగవంతం చేయాలని, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియలో జర్నలిస్టు సంఘాల అభిప్రాయాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను చురుగ్గా అమలు చేయడంతో పాటు శిక్షణా కార్యక్రమాలను విస్తరించాలని, వికార్‌బాద్ జిల్లాలోని జర్నలిస్టులకు స్థానికంగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తీర్మానించారు.అనంతరం నూతన జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించగా, మొత్తం 34 మంది సభ్యులతో కమిటీ ఏర్పడింది. అధ్యక్షుడిగా టి. రాంచందర్, కార్యదర్శిగా ఎం.డి. షఫీ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎ. ఆనంద్, మురళి గుప్తా, కె. కృష్ణ గౌడ్, సి. శ్రీనివాస్, కె. పాండు, హఫీజ్, బీమాషాప్ప బాధ్యతలు స్వీకరించారు. సహాయ కార్యదర్శులుగా జి. మాణిక్యం, వెంకట్, బసవరాజ్, కృష్ణ, అనిల్, రాజు, మద్దులపల్లి అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా బి. ప్రశాంత్ కుమార్, క్రీడల కార్యదర్శిగా వెంకట్ బాధ్యతలు చేపట్టారు. కార్యవర్గ సభ్యులుగా రమేష్, చంద్రశేఖర్, ఎన్. కుమార్, అజీజ్ అలీ, ఉదయ్, మహేందర్, ఏజాజ్, జగన్, అరుణ్ ఎన్నికయ్యారు. రాష్ట్ర మండలి సభ్యులుగా ఎం. రవీందర్, బి. సంజీవ్, వెంకట్ రాంరెడ్డి, జాతీయ మండలి సభ్యుడిగా మాసాని వెంకటయ్య ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని ఘనంగా సన్మానించారు.

## నేటి నుండి ఉప్పల్ రింగ్ రోడ్ మూసివేత

ఉప్పల్--నారపల్లి ఎలివేటెడ్ కారిడార్

నిర్మాణ పనుల కోసం మూడు నెలల పాటు ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: రామంతాపూర్ లేదా హబ్సిగూడ నుండి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు పిస్తా హౌస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక నుండి బీరప్పగడ్డ మీదుగా వరంగల్ జాతీయ రహదారిని చేరుకునే విధంగా ఆంక్షలు విధించారు. నాగోల్, ఎల్బీనగర్ వైపు నుండి వరంగల్ వెళ్ళే వాహనాలు హయాత్‌నగర్ మీదుగా పెద్ద అంబర్‌పేట్ వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు పైనుండి లేదా సర్వీస్ రోడ్డు మార్గాన ఘట్‌కేసర్ వద్ద వరంగల్ జాతీయ రహదారికి చేరుకోవాల్సి ఉంటుంది.పీర్జాదిగూడ వైపు నుండి సికింద్రాబాద్ వెళ్లే వాహనాలు ఉప్పల్ జంక్షన్ రాకముందు ఉన్న లక్ష్మారెడ్డి కాలనీ మీదుగా వెళ్లి ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న మాస్టర్ చెఫ్ రెస్టారెంట్ చేరుకొని, అక్కడ యూ టర్న్ తీసుకుని సికింద్రాబాద్ వైపు వెళ్ళాల్సి ఉంటుంది.పీర్జాదిగూడ నుండి నాగోల్ వెళ్లాలంటే ఉప్పల్ భగాయత్ లేఔట్ ద్వారా చేరుకోవాల్సి ఉంటుంది. నాగోల్ నుండి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు కూడా భాగాయత్ మీదుగా వెళ్ళాల్సి ఉంటుంది. హుబ్సిగూడ నుండి నాగోల్ వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి ఆంక్షలు లేవని తెలిపిన ఎంఎంటీసీ కమిషనర్.

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

విద్యాశాఖ నిర్లక్ష్యంతో నిబంధనలు గాలికొదిలిన స్కూల్స్

విద్యార్థుల భద్రత, సౌకర్యాలపై హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆందోళన



రంగారెడ్డి జిల్లా,నేటి శుభోదయ: రంగారెడ్డి జిల్లా పరిధిలో ప్రభుత్వం నిర్దేశించిన విద్యా మార్గదర్శకాలను పట్టించుకోకుండా అనేక ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా నిర్వహణ కొనసాగిస్తున్నాయని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు తగిన పర్యవేక్షణ చేయకపోవడం వల్ల పాఠశాలల్లో అనేక లోపాలు కొనసాగుతున్నాయని ఆయన విమర్శించారు.విద్యార్థుల భద్రత దృష్ట్యా పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖ సూచించిన ట్రాఫిక్ మరియు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాల్సి ఉన్నప్పటికీ చాలా పాఠశాలల్లో అవి కనిపించడం లేదన్నారు. తాగునీరు, పరిశుభ్రమైన మూత్రశాలలు, సరిపడ ఫర్నిచర్, విశాలమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆటస్థలాలు వంటి కనీస సౌకర్యాలు కూడా లేవని తెలిపారు. విద్యార్థుల మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే వాతావరణం కల్పించడంలో పాఠశాలలు విఫలమవుతున్నాయని అన్నారు.ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే గుర్తింపులను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కులు, భవిష్యత్తు రక్షణలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

## ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

: గిరిజన సంక్షేమం డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి – అర్హత, ఆసక్తిగల నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు మే 21 లోగా దరఖాస్తులు సమర్పించాలి

ఖమ్మం, నేటి శుభోదయ ::: సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం ఆధ్వర్యంలో 2 నుండి 4 నెలల పాటు వివిధ కోర్సులలో ఉచిత నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు, ఇట్టి అవకాశాన్ని ఖమ్మం జిల్లా పరిధిలో గల నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలనీ గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయ లక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్, బ్యూటీ తెరపిస్ట్, సిఆర్ఎం డొమెస్టిక్ నాన్ వాయిస్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ మేకప్ ఆర్టిస్ట్ కోర్సులను భద్రాచలంలోనీ గిరిజన భవన్ ప్రక్కన ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ అందించనున్నట్లు, టైలరింగ్ కోర్సు కు 9వ తరగతి ఆపైన అర్హత, జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ కొరకు ఇంటర్మీడియట్, మిగతా కోర్సులకు ఎస్సెసి అర్హత ఉండాలని తెలిపారు.అలాగే గెస్ట్ సర్వీస్ అసోసియేట్, గోట్/షీప్ ఫార్మర్, వేర్హౌస్ అసోసియేట్, మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్ కోర్సులను ఇల్లందు సుదిమల్ల యూత్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ అందించ నున్నట్లు, గోట్/షీప్ ఫార్మర్ కొరకు 8వ తరగతి ఆపైన అర్హత, మిగతా కోర్సులకు ఎస్సెసి అర్హత ఉండాలని తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫామ్, స్టడీ మెటీరియల్, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందించబడు తుందని, అర్హత గల 18 నుండి 35 సంవత్సరాలు గల గిరిజన యువతీ, యువకులు ఆధార్, కులం, పాస్ ఫోటో, స్టడీ పత్రాలతో కలెక్టరేట్ లోని గిరిజన సంక్షేమ కార్యాలయం (ఎస్ 30)లో మే 21 లోగా తమ దరఖాస్తును సమర్పించాలని గిరిజన సంక్షేమ శాఖ డిడి ఆ ప్రకటనలో తెలిపారు.

## వెల్జాల్ ప్రభుత్వ పాఠశాలలో 10 వ. తరగతిలో టాపర్లకు సన్మానం

–ఉపాధ్యాయులను విద్యార్థులను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




నేటిశుభోదయ: తలకొండపల్లి:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈరోజు విద్య వారోత్సవాల్లో 10 వ.తరగతి లో 500 పైనా మార్కులు సాధించిన 6 మంది విద్యార్థిని,విద్యార్థులకు,వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి, మెమంటో,నగదు పారితోషికం అందించడం జరిగింది.వెల్జాల్ ఎగ్జామ్ సెంటర్ లో 539 మార్కులతో టాపర్గా వచ్చిన ఎం. లక్ష్మీ ప్రణతిని శాలువాతో సన్మానించి, మెమొంటో, తో పాటు 3000-00 రూపాయలు నగదు పారితోషికం అందించడం జరిగింది.ప్రసన్న 533 మార్కులు భార్గవి 518 మార్కులు వినయ్ 508 మార్కులు శృతి 507 మార్కులు, సోహాన బేగం 507 మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శాలువతో సన్మానించి, మెమొంటో అందించి, ఒక్కొక్కరికి 1000-00 నగదు పారితోషికం అందించడం జరిగింది.పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించడంతో ప్రధాన ఉపాధ్యాయురాలు నసీమా సుల్తాను గారిని శాలువాతో సన్మానించి మేమంటో అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నసిమా సుల్తానా,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,మాజీ సింగల్ విండో చైర్మన్ ఆయిల్ అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీలు జి శ్రీనివాసమూర్తి, ఎం అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ అజీజ్ సీనియర్ నాయకులు పి అశోక్ బాబు,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిఫ్,నాయకులు లకు మల్ల మల్లేష్, పులిజాల విష్ణు విద్యార్థినుల తల్లిదండ్రులు ఎం శ్రీనివాస్ గౌడ్, ఏ కోటయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు

**: డిఆర్డిఓ శ్రీరామ్ - జాబ్ కార్డు కలిగి ఈ కేవైసీ నమోదు చేసుకున్న వారికి అవకాశం**

ఖమ్మం, నేటి శుభోదయ ::: జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పించే అవకాశం ఉన్నందున, జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు జాబ్ కార్డు కలిగి ఈ కేవైసీ ప్రక్రియ నమోదు చేసుకున్న వారికి పనులు కల్పిస్తున్నట్లు ఇట్టి అవకాశాన్ని రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 63 వేల మంది కూలీలు పనులకు హాజరవుతున్నారని, మే 16న పెండింగ్ లో ఉన్న కూలీల వేతనాలు 16.76 కోట్లు విడుదల అయినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూ ఉద్యానవన పంటల సాగు క్రింద మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్, వెదురు, జీడిమామిడి, మునగ, కొబ్బరి, శీతాకాల వంటి తోటల పెంపకానికి ప్రోత్సహించి రైతులకు శాశ్వత ఆదాయ వనరులను కల్పించడం జరుగుతుందని, 5 ఎకరాల లోపు భూమి ఉన్న ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు అర్హులని, జాబ్ కార్డు కలిగిన ప్రతి రైతు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి మండల కార్యాలయంలోని ప్రోగ్రామ్ అధికారిని సంప్రదించాలని డిఆర్డిఓ కే.శ్రీ రామ్ ఆ ప్రకటనలో తెలిపారు.

## భగవంతుడి ఆశీస్సులు రవికుమార్ యాదవ్ పై ఉండాలని ప్రత్యేక పూజలు

**– బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కి జన్మదిన శుభాకాంక్షలు..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ పై భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఉమ్మడి మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆకాంక్షిస్తూ రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు మదీనా గూడ లోని బీజేపీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మక్త మహబూబ్ పేట్ డివిజన్ నలుగురు వేదపండితులు సన్నాయి మేళాల తో వేదిక గా ప్రత్యేక ఆశీర్వాద పూజలు నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ముందు ముందు మరెన్నో ఉన్నత పశువులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాజే రావు శ్రీను, రెడ్డమ్మ,, రాము, డివిజన్ సీనియర్ నాయకులు, మారబోయిన రవి కుమార్ యాదవ్ అభిమానులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## పెరిగిపోతున్న పైశాచికత్వం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల ఒక తల్లి తన కుమారుని క్రమశిక్షణలో పెంచాలని రిస్ట్రిక్షన్స్ ను అమలు చేయడంతో అది సహించని కుమారుడు ఆ తల్లిని హత్య చేయడం జరిగింది. దానితో పాటుగా సినిమాల ప్రభావంతో తాను డాన్ కావాలన్న లక్ష్యం కూడా అతని మనసులో ఉండేదని తెలియ వచ్చింది. టీనేజ్ కూడా నిండని వయసులో ఎటువంటి ఆలోచన రావడం పైశాచికత్వానికి నిదర్శనంగా ఈ సంఘటన అని చెప్పవచ్చు. మరోపక్క వ్యామోహం మోజులో దాదాపు తన కుమారుడు వయసున్న యువతితో వివాహం చేసుకొని సహజీవనం చేస్తున్నారు. హైదరాబాదు లో ఇంజనీరింగ్ చదువుకుంటున్న ఒక విద్యార్థిని ప్రేమలో దించి ఆ ప్రేమను దించిన అనంతరం బంధువులకు తెలియడంతో హత్యకు గురికాబడ్డాడు. ఇది అమ్మాయి ప్రోత్సాహం వల్లే జరిగిందని యువకుడి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇటీవల జడ్చర్లలో ఒక యువతిని దారుణంగా హత్య చేయడం జరిగింది. తనను ప్రేమించమని వెంటపడుతూ ప్రేమించలేదని ఉన్మాదంతో దాడి చేసి చంపేయడం జరిగింది. ఆ ఉన్మాదిని ప్రజలు దారుణంగా చంపేశారు. మహారాష్ట్రలో ఒక గ్రామంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన ఒక మహిళా కుటుంబం పై అదే సామాజిక వర్గం చెందిన వారు దారుణంగా దాడి చేసి మహిళల వస్త్రాలను చించివేసి సుమారు రెండు కిలోమీటర్ల వరకు బీచ్ కి వెళ్ళిన సంఘటన వైరల్ అవుతుంది. బాధిత కుటుంబాన్ని ఆ ఊరిలోని ఒక గ్రామ పెద్ద గతంలో బహిష్కరించడం జరిగింది. బాధిత మహిళా కుటుంబం ఆలయ ప్రవేశానికి వస్తే తోటి మహిళలని చూడకుండా ఘోరంగా దాడి చేసి దారుణంగా కొట్టడం జరిగింది. ఇది అధికార దాహానికి కులాహంకారానికి దర్పనంగా స్థానికులు పేర్కొంటున్నారు. మహిళలు పై దాడి జరుగుతున్న ఎవరు ఆపే ప్రయత్నం చేయలేదు. పోలీసులు రంగ ప్రవేశం చేసే వరకు వారిని దాడి చేస్తూనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్లో సైతం గత కొద్ది నెలల క్రితం కొన్ని కులాలను ఆలయ ప్రవేశం చేయకుండా అడ్డుకున్న సంఘటనలు ఎదురయ్యాయి. దీని దళిత సంఘాలు తీవ్రంగా ఖండించాయి. కొన్నిచోట్ల పురుషుల అరాచకాల కంటే మహిళల అరాచకాలు ఎక్కువ అవుతున్నాయి. పెళ్లి ఒకరితో ప్రేమ వ్యవహారం ఒకరితో చేస్తూ భర్తలను హతమార్చుతున్న సంఘటనలు తరచూ చూస్తూనే ఉన్నాం. ప్రేమ పేరిట యువతీ యువకులు ఒకరినొకరు మోసం చేసుకుని సంఘటనలు కూడా ఎక్కువ అవుతున్నాయి. పెళ్లిలంటేనే యువకులు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత సమాజంలో.

## జిల్లాలో అత్యధిక హాజరు నమోదు చేసిన కన్నాల విద్యార్థి విక్రమ్‌కు సన్మానం




మంథని / పెద్దపల్లి, మే- 17, నేటిశుభోదయ:పెద్దపల్లి జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో అత్యధిక హాజరు శాతం నమోదు చేసిన మంథని మండలం కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి పిట్టల విక్రమ్‌ను జిల్లా కేంద్రంలో సన్మానించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, మంథని మండల విద్యాశాఖ అధికారి డి. లక్ష్మి పాల్గొని విక్రమ్‌కు శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ... "నిరంతర హాజరు విద్యార్థిలో క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా, భవిష్యత్తులో విజయానికి బాటలు వేస్తుంది" అని తెలిపాడు. విద్యార్థి విక్రమ్ చూపిన క్రమశిక్షణ, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శమని అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్నాల సర్పంచ్ జి. గట్టయ్య, ప్రధానోపాధ్యాయుడు ఎన్. హరిప్రసాద్‌తో పాటు ఉపాధ్యాయులు కె. శ్రీనివాస్, ఎ.పి. రాజు, జి. రాధిక, సావిత్రి, శ్రీలత, వెంకటేశ్వర్లు, బి. సంపత్ పాల్గొన్నారు.

## నేను అసూయ పడేవాన్ని కాదు

**: సినీ నటుడు రజనీకాంత్ తమిళనాడు,**



నేటి శుభోదయ ::: తమిళనాడులో ఇటీవలి రాజకీయ పరిణామాల నేపథ్యంలో రజనీకాంత్ తొలిసారిగా స్పందించారు. నేను రాజకీయాల్లో లేను. విజయ్ ముఖ్యమంత్రి కావడంపై నేనెందుకు అసూయపడతానని ప్రశ్నించారు. ఆదివారం ఆయన తమిళనాడు లో మీడియాతో మాట్లాడారు. కమల్ హాసన్ సీఎం అయితే అసూయ పడేవాన్నేమో అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. విజయ్ నాకు సమకాలికుడు కాదు. ఆయనకు నాకు 25 ఏళ్ల వ్యత్యాసం ఉంది అంటూ ఆయన వ్యాఖ్యానించారు. తమిళనాడు ప్రజలు మార్పును కోరుకున్నారు. అందుకే విజయ్ ని గెలిపించారని రజనీకాంత్ అభిప్రాయపడ్డారు.నేను స్టాలిన్ ను కలవడంలో ఎలాంటి రాజకీయం లేదు. స్టాలిన్ నాకు ఎప్పటినుండో మంచి మిత్రుడు. ఎన్నికల్లో గెలుపోటములు సహజం. కేవలం ఆయనను స్నేహపూర్వకంగా కలిసాను. అది ఒక బాధ్యతగా భావించానని అన్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత పరిణామాల క్రమంలో విజయ్ ని సీఎం కాకుండా అడ్డుకునే ప్రయత్నం చేసినట్లు లేనిపోని ఆరోపణలు దుష్ప్రచారం చేస్తున్నారు. అలాంటి నీచ రాజకీయం నేను చేయను. నా వ్యక్తిత్వం అలాంటిది కాదని అందరికీ తెలుసని రజనీకాంత్ అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలి

**మండలాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు వారం రోజుల్లో సన్మానం. ప్రతి హైస్కూల్ పరిధిలో టాపర్ విద్యార్థుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి. పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా పేరెంట్స్ అప్రమత్తంగా ఉండాలి.విద్యా వారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని / పెద్దపల్లి, మే--17, నేటిశుభోదయ :ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఆదివారం ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా వారోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకున్న 98 మందికి పైగా విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ ఫలితాల సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో రిన్నోవేషన్ పనులు, టాయిలెట్లు, అదనపు తరగతి గదులు, తాగునీటి సదుపాయాలు, చిన్నపాటి మరమ్మత్తులు వంటి అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి పూర్తి చేశారని అన్నారు. ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రంగా సందర్శించిన తెనుగువాడ పాఠశాల అప్పట్లో శిథిలావస్థలో ఉండేదని, అనంతరం దానిని పూర్తిగా రిన్నోవేట్ చేసి కలెక్టర్ ఆధ్వర్యంలో అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడం సంతోషకరమని అన్నారు. పెద్దపల్లి పట్టణ పరిధిలో పదవ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన 98 మంది విద్యార్థులు ఉన్నారని, మిగిలిన ఐదు గ్రామీణ మండలాల్లో 138 మందికి పైగా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరందరికీ రాబోయే వారం రోజుల్లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు.మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మరింత గుర్తింపు లభించడంతో పాటు ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు చేసిన కృషి సమాజానికి తెలియజేసే అవకాశం ఉంటుందని అన్నారు. వచ్చే ఏడాది సన్మానించే విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని కలెక్టర్ సహా ఉన్నతాధికారులను ప్రభుత్వ విప్ సూచించారు. ప్రతి హైస్కూల్ పరిధిలో మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఇంటర్ చదివే దశలో కొంతమంది విద్యార్థులు చెడు అలవాట్లకు గురయ్యే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గత ఏడాదితో పోల్చితే ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో పెద్దపల్లి జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.పదవ తరగతిలో మంచి ఫలితాలు వచ్చాయని అక్కడితో సంతృప్తి చెందకుండా, ఇంటర్మీడియట్‌లో తమ ఆసక్తికి అనుగుణమైన కోర్సుల్లో చేరి మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ విద్యార్థులు ఇతరులకు స్ఫూర్తిగా నిలిచేలా ఎదగాలని ఆకాంక్షించారు.పెద్దపల్లి జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన గణనీయంగా మెరుగుపడిందని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష 10వ తరగతి, ఇంటర్ పరీక్షలో అధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానిస్తూ, వారికి రూ.10 వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## క్రేజ్ తగ్గుతున్న ఇంజనీరింగ్ విద్య

ఖమ్మం, నేటి శుభోదయ ::: అసలే ఇంజనీరింగ్ కోర్సులకు ప్రాధాన్యత తగ్గుతుంటే అందులో ఉన్న కొన్ని ప్రధానమైన ప్రాధాన్యమైన కోర్సులను డిగ్రీ కళాశాలలో ప్రవేశపెట్టడం ఇంజనీరింగ్ కళాశాలలో చేరే వారి సంఖ్య చాలా వరకు తగ్గే ప్రమాదం లేకపోలేదు. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలలో ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సు రాసిన వారికి సమాన ప్రాధాన్యత ఇవ్వటం వల్ల ఇంజనీరింగ్ వాళ్లకి తీవ్రంగా తీవ్ర నష్టం జరిగే ప్రమాదం లేకపోలేదు. ప్రొఫెషనల్ కోర్సు డిగ్రీ కోర్సులను చదివిన వారిని సమానంగా చూస్తే ఇంజనీరింగ్ కోర్సులు భవితవ్యం ఏమిటి. లక్షలు పెట్టి ఇంజనీరింగ్ కోర్సులు చదివిస్తే అదే కోర్సు డిగ్రీ స్థాయిలో వేల రూపాయలు అయిపోవటం వారు ఇంజనీరింగ్ చదివిన వారితో పోటీ పడటం ఎంతవరకు సమంజసం. డిగ్రీ కోర్సులలో చేరేవారు పెంచడం కోసం ప్రోవిషనల్ చేర్చడం ఎంతవరకు న్యాయం అని ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్న తరుణంలో డిగ్రీ వారిని పోటీకి దింపటం ఎంతవరకు సమంజసం. ఇప్పటికే ఇంజనీరింగ్ చదివే వారికి ఏం జరిగిందని ఇప్పుడు చదువుతున్న విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

## విజయ్ నాకు సమవుజ్జీ కాదు

**- రజినీకాంత్ సంచలన వ్యాఖ్యలు- కమల్ సీఎం అయితే అసూయపడతా**

**- స్టాలిన్ నాకు మంచి మిత్రుడు- పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాణ్ని**

**- రాజకీయాలతో సంబంధం లేదు**



చైన్నై, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ"స్పెషల్ కరస్పాండెంట్) :::

తమిళనాడు ప్రజలు మార్పు కోరుకున్నారని అందుకే విజయ్ గెలిచారని స్టార్ హీరో రజినీకాంత్ అన్నారు. తనకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. తానే గనక పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాడినన్నారు. డీఎంకే అధినేత స్టాలిన్ తనకు మంచి స్నేహితుడని తెలిపారు. అందుకే ఆయన్ని కలిసినట్లు వెల్లడించారు. ఎన్నికల ఫలితాల అనంతరం స్టాలిన్‌ను కలిసిన నేపథ్యంలో రజినీపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆదివారం చెన్నైలోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు.


## శివరాంపల్లి గ్రామంలో హిందూ సమ్మేళనం




రాజేంద్ర నగర్,మే17(నేటి శుభోదయ):శివరాంపల్లి గ్రామంలో నిర్వహించిన "హిందూ సమ్మేళనం" కార్యక్రమం భక్తి, ఐక్యత,హిందూ ధర్మ చైతన్యంతో ఘన విజయాన్ని సాధించింది.గ్రామ ప్రజలు,యువత,మహిళలు,సేవా బృందాలు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో హిందూ సమాజ ఐక్యత,సంస్కృతి పరిరక్షణ, స్వధర్మ ఆచరణ,సేవా భావం వంటి అంశాలపై ప్రముఖులు ప్రసంగించారు.ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాధా మనోహర్ దాస్,డా.అన్నదాన సుబ్రహ్మణ్య,ఆశా జోషి హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని వివరించారు.కార్యక్రమం మొత్తం భక్తి భావంతో,క్రమశిక్షణతో కొనసాగి గ్రామ ప్రజలలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించింది. హిందూ సమాజ పరిరక్షణ,సంస్కృతి అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి శివరాంపల్లి గ్రామస్తునికి నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు."ఇంటి లోపల కులం ఉండవచ్చు..ఇంటి బయట మనమందరం హిందువులమే.



## అసమర్థ ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రజలకు ఇక్కట్లు:పట్లోళ్ల కార్తిక్ రెడ్డి




రాజేంద్రనగర్,మే17(నేటి శుభోదయ):ప్రజా ధనంతో నిర్మించిన రిజర్వాయర్లను అశ్రద్ధతో వాడుక లోకి తీసుకురాక,భూగర్భ జలాల కొరత,నీటి సరఫరా లేకపోవడం,ప్రైవేట్ ట్యాంకర్ల దోపిడీతో విసిగి వేసారి,ప్రస్తుత తరుణంలో సరిపడా నీరు సరఫరా చేయకుండా,పార దర్శకత లేని 5 సంవత్సరముల క్రితం నీటి బాకి బిల్లులు,పెనాల్టీలతో జల మండలి అధికారులు జలగలుగా పట్టి పీడిస్తున్నారని మణికొండ,నెక్నంపూర్ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించాలని సదుద్దేశంతో బిఆర్ఎస్ పార్టీ వాక్ ఫర్ వాటర్ కార్యక్రమం తలబేడితె,ప్రజలకు మేలు చేసే స్థాయి,అవకాశం కలిగి ఉండి కూడా ప్రక్కనే జంట జలాశయాలు ఉన్నను స్థానికుల దప్పిక తీర్చలేని ప్రజా ప్రతినిధులు,వారి భజన బృందం ఆడ రాక మద్దెల దరువు అన్నట్లు కాకమ్మ కథలు చెబుతూ,పరులపై అపనిందలు వేస్తూ తన నలుపు తెలియని గురిగింజ పాత్ర పోషిస్తు ప్రజలను మోసం చేస్తున్నారని,అంతేకాకుండా రాజకీయ అంతిమ సమయం ఆసన్నమైందని,సమయం వచ్చినప్పుడు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అందుకు




సిద్దంగా ఉండాలని భజన బృందం నాయకులకు స్థానిక ప్రజలు హితవు పలికారు.అధికారుల ప్రజా ప్రతినిధుల అసమర్థకు పరాకాష్టగా,నీరె జీవం,లేనిచొ జీవితమే దుర్లభం అనే నగ్న సత్యాన్ని గ్రహించి రేపటి తరాలను దృష్టిలో పెట్టుకుని పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఆదివారం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు కార్తీక్ రెడ్డి ఆద్వర్యశీలో స్థానిక పార్టీ నాయకులు జరిపిన వాక్ ఫర్ వాటర్ కార్య క్రమంనకు కని విని ఎరుగని రీతిలో స్థానిక ప్రజలు,మహిళలు,యువత,ముసలి ముతకా అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం గావించినారు.అందుకుగాను చింత చెట్టు నుండి మర్రి చెట్టు వరకు జరిగిన నీటి కొరకు పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతాభి వందనములతొ కూడిన ధాన్యవాధములు తెలియ జేశారు.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు,అధికారులు,భజన బృందం నాయకులు కుంభకర్ణ నిద్రావస్థ నుండి మేలుకొని ప్రజల బాగోగులను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగాలని బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ,నెక్నంపూర్ నాయకులు హెచ్చరిస్తున్నారు.

## టిజి ఎం ఆర్ జే సి ఖమ్మం గర్ల్స్--1 లో ఘనమైన టిజ ఈఆపెక్ట్ --2025 ఫలితాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని టిజిఎంఆర్జేసి ఖమ్మం గర్ల్స్--1 కళాశాల విద్యార్థినులు టిజి ఈఆపెక్ట్ --2025 ఫలితాలలో విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షకు మొత్తం 62 మంది విద్యార్థినులు హాజరుకాగా, అందులో 41 మంది అర్హత సాధించి కళాశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారు.ఇంజినీరింగ్ విభాగంలో మొహమ్మద్ ఫర్జిన్ ఫిర్దోజ్ 21437 ర్యాంక్, షేక్ సన్నీ 22902 ర్యాంక్, షేక్ సైనూ 31525 ర్యాంక్ సాధించగా, బైపిసి విభాగంలో షేక్ సమీనా ఫిర్దోస్ 15720 ర్యాంక్, సంపేట కుసుమ 19214 ర్యాంక్ సాధించి కళాశాలకు గౌరవం తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చుండు అఖిల విద్యార్థినులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. క్రమశిక్షణతో కూడిన బోధన, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, సిబ్బంది కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. కళాశాల సాధించిన ఫలితాలను ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం . డి. ముజాహిద్, జిల్లా ఇన్‌చార్జ్ అధికారి శ్రీనివాస్ రావు, ప్రాంతీయ లైజన్ కోఆర్డినేటర్ ఎం. జె.అరుణ కుమారి, విజిలెన్స్ టీమ్ సీతా రాములు, రవూఫ్, జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ అఫ్రోజ్ ప్రత్యేకంగా అభినందించారు.

## తెలంగాణ రాష్ట్ర మెడికల్ సెల్ సమావేశం నిర్వహణ

**అధ్యక్షత వహించిన డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి**




వికారాబాద్ మే 17 నేటి శుభోదయ :హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర మెడికల్ సెల్ సమావేశం రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ సెల్ కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు.సమావేశానికి రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ రష్మీ కండ్లికర్, డాక్టర్ రామకృష్ణ, అడ్వైజర్ డాక్టర్ మురళి మోహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన వైద్యులు కూడా హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు.రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యుల సమన్వయం మరింత బలపడాలని సమావేశంలో అభిప్రాయపడారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను విస్తరించడం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించడం అవసరమని సూచించారు.భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. ప్రజల ఆరోగ్య రక్షణకు వైద్యులు సమిష్టిగా పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

## మాదిగ పల్లెలకు తరలండి... చైతన్యవంతులు చేయండి..!



హనుమకొండ జిల్లా ప్రతినిధి ;నేటి శుభోదయ( మే 17):పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన 40 రోజుల కార్యచరణను విజయవంతం చేయడానికి మాదిగ పల్లెలకు తరలాలని ఎమ్మార్పీఎస్, జాతీయ మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ పిలుపునిచ్చారు ఆదివారం హనుమకొండలోని హంటర్ రోడ్ డి కన్వెన్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన జిల్లా సమావేశంలో ముఖ్యఅతిథిగా బొడ్డు దయాకర్ మాదిగ , గౌరవ అతిథిగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగలు హాజరై మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో 30 ఏళ్ల పోరాటం చేసి వర్గీకరణ సాధించుకున్నామని ఈ సాధించుకున్న వర్గీకరణ ఫలాలను మన జాతి బిడ్డలు అందిపుచ్చుకునేలా వారిని చైతన్యం చేయాలని ఆయన వివరించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, ఇచ్చిన కార్యచరణలో భాగంగా గో టు విలేజ్ మాదిగ పల్లెలకు తరలండి కార్యక్రమం ఈనెల 25 నుండి మొదలుకొని జూలై 25 వరకు జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బొడ్డు దయాకర్ మాదిగ విజ్ఞప్తి చేశారు. అలాగే ఇంతకుముందు హనుమకొండ జిల్లా పరిధిలో ఉన్న అన్ని మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు నూతన కమిటీల నిర్మాణం జరిగిందని అలాగే ఎక్కడైతే గ్రామాలలో నూతన కమిటీలు నిర్మాణం జరగలేదు అక్కడ ఎంఆర్పీఎస్ మరియు ఎంఎస్పి అనుబంధ సంఘాల గ్రామ కమిటీలు నిర్మాణం చేసి అలాగే ఎక్కడైతే గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గద్దెల నిర్మాణం జరగలేదో అక్కడ నూతన గద్దెనిర్మాణాలు చేసి ఏదైతే మాదిగలకు పండుగ దినోత్సవం అయినా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం జూలై 7 తో 32వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు జరపాలని ఆయన కోరారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర

**ఎంసెట్ మెరిసిన తొమ్మిది రేకుల విద్యార్థి హనితేజ్**


**రాష్ట్రస్థాయిలో 173వ ర్యాంక్ సాధించి గ్రామానికి గర్వకారణం**



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలంలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన బీసా హనితేజ రెడ్డి ఎంసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 173వ ర్యాంక్ సాధించి విశేష ప్రతిభ కనబరిచాడు. గ్రామ సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి కుమారుడైన హనితేజ చిన్ననాటి నుంచే చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ క్రమశిక్షణతో ముందుకు సాగాడు. కఠిన పోటీ వాతావరణంలో రాష్ట్రస్థాయిలో మెరుగైన ర్యాంక్ సాధించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.హనితేజ విజయాన్ని పురస్కరించుకొని గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, యువకులు ఆయనను ఘనంగా అభినందించారు.తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, స్వీయ కృషి వల్లే ఈ ఫలితం సాధ్యమైందని కుటుంబ సభ్యులు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. హనితేజ సాధించిన ఈ విజయం గ్రామ యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు.

## బిజెపి పార్టీ అగ్ర నాయకుల వ్యవహార శైలిని చూసి గూడెపు రాజేందర్(అడ్వకేట్) బి ఆర్ ఎస్ వాటిలో చేరిక

**:ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**




రాజేంద్రనగర్,మే17(నేటి శుభోదయ):బిజెపి పార్టీ అగ్ర నాయకుల వ్యవహార శైలిని చూసి మనసు మార్చుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని బీజేపీ సీనియర్ నాయకులు గూడెపు రాజేందర్(అడ్వకేట్) తెలిపారు.ఆదివారం నర్కుడ మాజీ సర్పంచ్ క్రీ.శే.గూడెపు వీరయ్య తనయుడు బీజేపీ సీనియర్ నాయకులు గూడెపు రాజేందర్(అడ్వకేట్)తో పాటు సీనియర్ నాయకులు గూడెపు బలవంత్ రావు,గూడెపు గోపాల్,గూడెపు రవి కిరణ్,గూడెపు కళ్యాణ్,సంపత్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పారట్టె ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్,శంషాబాద్ మండల్ మాజీ జడ్పిటిసి బుర్కుంట సతీష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కార్యకర్తల మధ్య బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.

## రాజీవ్ మెమోరియల్

## జ్యోతి యాత్రకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 17 నేటి శుభోదయ: తమిళనాడు రాష్ట్రం చెన్నై నుండి బయలుదేరిన రాజీవ్ మెమోరియల్ జ్యోతి యాత్రకు ఆదివారం నిజామాబాద్ కాంగ్రెస్ నాయకులు నిజామాబాద్ అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణతో పాటుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి,రాష్ట్ర కర్పోరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్ సాధారణంగా ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ......రాజీవ్ గాంధీ సేవలను దేశం గర్వంగా స్మరించుకుంటోందనీ,1944 ఆగస్టు 20న జన్మించిన రాజీవ్ గాంధీ1984 నుండి 1989 వరకు భారత దేశ 6వ ప్రధానమంత్రిగా సేవలందించారన్నారు.ఆయన పాలనలో టెలికమ్యూనికేషన్,సాంకేతిక విజ్ఞానం,విద్యా రంగాల్లో కీలక సంస్కరణలు చేపట్టి ఆధునిక భారత నిర్మాణానికి బలమైన పునాది వేశారన్నారు.యువత సాధికారత,గ్రామీణాభివృద్ధి,పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారూ అని అన్నారు.ఆధునిక భారత దేశ నిర్మాణానికి ఆయన కలిగిన దూరదృష్టి నేటికీ యువతకు ప్రేరణగా నిలుస్తోందనీ ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జగడం సుమన్,సాయికుమార్ గౌడ్ తదితరాలు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో ఉచిత యోగా శిక్షణ

**శిబిరంఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతో అవసరం**

**వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: కౌన్సిలర్ లక్ష్మీ శ్రీనివాస్**




గజ్వేల్ 17 మే 17 2౦26 : నేటి శుభోదయ: యోగా మన ఆయుధం అయితే ఆరోగ్యం మన బానిస అవుతుందని సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. భరత్ నగర్ గోదాం వద్ద ఉన్న వినాయక మండపంలో, దేవసాని యోగా గురువు అనిత, కౌన్సిలర్ లక్ష్మీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యోగా అనేది ఉదయం వేళ శరీరానికి అందించే ఒక మంచి ప్రక్రియ అని, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో తెలియజేసేందుకు ఈ చిన్న ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వేసవి సెలవుల వల్ల మహిళలకు కొంత సమయం దొరుకుతుందని, సాధారణ రోజుల్లో పిల్లల స్కూళ్లు, ఆఫీసుల హడావుడితో మహిళలు బిజీగా ఉంటారని అన్నారు. ఇప్పుడు దొరికిన ఈ ఖాళీ సమయంలో రోజుకు ఒక గంట యోగాకు కేటాయించాలని పిలుపునిచ్చారు. యోగా ఎందుకు చేయాలి, ఎలా చేయాలి అనే విషయాలపై శిక్షణలో ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. నిత్యం యోగా, మెడిటేషన్ (ధ్యానం) చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, బీపీ, షుగర్ వంటి వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని వివరించారు. వార్డు ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాస మహర్షి యోగ బృందం గురూజీ నాగభూషణం, ఆనంద్, నాగేందర్, రాజు, నవీన్, కృష్ణమూర్తి, రవి, బూపతి, రాము, రాంప్రసాద్, కైలాస రాజు, ప్రభు, కిషన్, విజయలక్ష్మి సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**కోడిచర్లలో రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ఏర్పటు చేసిన మాల్లేష్ యాదవ్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 17: కొత్తూరు మండలంలోని కొడిచెర్ల గ్రామంలో మల్లేష్ యాదవ్ ఏర్పాటుచేసిన ఇంక్రెడిబుల్ ఇండియా రియల్ ఎస్టేట్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ వ్యాపార రంగంలో పారదర్శకత,నమ్మకం ముఖ్యమని పేర్కొన్నారు.యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని,రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కిషన్ నాయక్,ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు వెంకట్ రెడ్డి,మాణిక్ రెడ్డి,శివ చారి,నరసింహ గౌడ్, కడాల శ్రీశైలం,చెన్నయ్య యాదవ్,రాముల యాదవ్,జనార్ధన్ యాదవ్,నరేష్ రెడ్డి,రాందాస్,బిచ్య నాయక్,సంతోష్ నాయక్,శంకర్ నాయక్ నరేష్ నాయక్ వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## సంఘటితంగా ఉద్యమం కొనసాగించాలి : పాటి అప్పారావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమం కొనసాగించాలి అని యూనియన్ నేత పాటి అప్పారావు పిలుపునిచ్చారు. జి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం డిపో గ్యారేజీ కమిటీ సమావేశం ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీస్ ఖమ్మం నందు జరిగింది. గ్యారేజీ అధ్యక్షులు కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు మాట్లాడుతూ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పడిన ఆరు సంఘాల జేఏసీతో గత నెల ఏప్రిల్ 22వ తారీకు నుండి 24 వరకు జరిగిన సమ్మెలో కార్మికులందరూ సంఘటితంగా పాల్గొని జయప్రదం చేశారని గుర్తు చేశారు. 2019లో జరిగిన సమ్మెలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు అశ్వద్ధామ రెడ్డి ఆధ్వర్యంలో సమ్మె చేసి ఉన్న హక్కు యూనియన్ల రెప్రజెంటేషన్ కూడా కోల్పోయినమని తెలియజేశారు. 2026 సంవత్సరంలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జేఏసీగా ఆరు సంఘాలతో ఏర్పడి చేసిన సమ్మెలో 32 డిమాండ్లు నెరవేర్చుకోవడంతోపాటు పోయిన హక్కు యూనియన్ల పునరుద్ధరణ, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయటం నెరవేర్చుకోబోతున్నామని తెలియజేశారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ చేసే పోరాటాలకు ఆకర్షితులై ఈరోజు ఖమ్మం డిపోలో గ్యారేజీ కార్మికులు పెద్ద ఎత్తున టిఎంయు, వివిధ కార్మిక సంఘాల నుండి స్వచ్ఛందంగా వచ్చి ఎంప్లాయిస్ యూనియన్ లో సభ్యత్వాన్ని తీసుకున్నందుకు వారికి సాదరంగా స్వాగతం పలికారు. అందరు కలిసి ఎంప్లాయిస్ యూనియన్ ను బలపరిచి భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ముందుండాలని కోరుకుంటూ విలీన కమిటీలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రాతినిధ్యం ఉండే విధంగా కార్మికులందరూ యూనియన్ ని బలపరచాలని కోరారు.ఈ సమావేశంలో ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజియన్ అధ్యక్షులు బి .ఎస్ .రెడ్డి, జిల్లా నాయకులు రామకృష్ణ, సునీల్ ఖమ్మం డిపో అధ్యక్ష కార్యదర్శులు దేశబోయిన జగన్నాథం,బేతంపూడి బుచ్చిబాబు, గ్యారేజీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి.వి.లు డిఎన్ రావు, రమేష్ బాబు, రాజు, మూర్తి, ఋషి, రమేష్, భాస్కర్ నరసింహారావు, సలీం, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు పేరుతో తొగిన రోడ్డును బుధవారం లోపు పనులు ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున నిరసన చేస్తా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



రాజేంద్రనగర్,మే 17(నేటి శుభోదయ):శంషాబాద్ బస్టాండ్ నుండి రాలగూడ వరకు మున్సిపల్ అధికారులు రోడ్డు వెడల్పు చేస్తున్నామని ఉన్న రోడ్డుని కాస్త ధ్వంసం చేసి ప్రయాణం చేయడానికి వీలు లేకుండా చేసిన దానికి ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులపై మండిపడ్డారు. రాజీవ్ నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానికంగా ఉండి స్థానిక ప్రజల సమస్యను పట్టించుకోకపోవడంతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ప్రజల ఫిర్యాదు చేయడంతో అధికారులకు నేరుగా ఫోన్ చేసి మాట్లాడడం జరిగింది. దీంతో సోమవారం నుండి బుధవారం వరకు రోడ్డు పనులు చేపట్టకపోతే నేరుగా నేనే రంగంలోకి దిగి పెద్ద ఎత్తున నిరసన చేపట్టడం జరుగుతుందని అధికారులకు ఫోన్లో సమాచారం చేరవేశారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ ఆర్ అండ్ బి అధికారులు స్పందించి శంషాబాద్ బస్టాండ్ నుండి రాలగూడ రోడ్డు వరకు తవ్విన రోడ్డును వెంటనే పనులు ప్రారంభించి స్థానిక ప్రజల సమస్యను పరిష్కరించాలని ఆమె ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్కు సూచన చేశారు.

## ప్రతి కార్యకర్త అంకితభావంతో పోరాడాల్సిన అవసరం

**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్**

**మహా ధర్నాకు చలో హైదరాబాద్..**

**షాద్ నగర్ లో మహాధర్నా కరపత్రాలు విడుదల**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 17: గిరిజన హక్కుల సాధన కోసం ప్రతి గిరిజన నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పోరాడాల్సిన అవసరం ఉందని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్ అన్నారు. ఆధ్వర్యంలో చేపట్టనున్న మహా ధర్నాకు సంబంధించిన హైదరాబాద్ మహాధర్నా పేరిట కరపత్రాలను ఆదివారం పట్టణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మహాధర్నాను విజయవంతం చేయాలని నేతలను, కార్యకర్తలను, గిరిజన ప్రజలను కోరారు. తాలూకా అధ్యక్షుడు పాతావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన న్యాయ కార్యదర్శి చందర్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ఉమ్లా నాయక్, కార్యదర్శి మోహన్, యువజన అధ్యక్షుడు సంజు నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షుడు అయోధ్య శ్రీనివాస్, ఆరు మండలాల అధ్యక్షులు రాము నాయక్, బాబు నాయక్, సంతోష్ నాయక్, రాజు నాయక్, గోపాల్ నాయక్, రామ్ చరణ్ నాయక్ రాందాస్ నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బానోత్ రమేష్ దంపతులకు అభినందనలు



ఖమ్మం అర్బన్, నేటి శుభోదయ ::: బానోత్ రమేష్ దంపతులకు పలువురు అభినందనలు తెలిపారు. అవధులు లేని ప్రేమానురాగాలతో మీ వైవాహిక జీవితం ఆనందంగా, అన్యోన్యంగా సాగిపోవాలని కోరుకుంటూ అభినందనలు తెలియజేశారు. బానోత్ రమేష్, రజిత కు హృదయపూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ, మీ దాంపత్య జీవితం ప్రేమ, నమ్మకం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తూ, ఇలాగే నవ్వులతో, ఆనందాలతో, కుటుంబ సంతోషాలతో మరెన్నో పెళ్లిరోజు వేడుకలు ఘనంగా కలిసి జరుపుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 17 నేటి శుభోదయ :ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ప్రతి ఒక్కరూ సేవ కార్యక్రమాల్లో ముందుండాలని సుద్దపల్లి ఉప సర్పంచ్ క్రాంతి కుమార్ అన్నారు.ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సుద్దపల్లి గ్రామంలోనీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిత్యావసర సరుకుల ఛాలెంజ్ -2026 కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగింది.నిరంతరం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమలకి సంబంధించి ఈ నిత్యవసర వస్తువుల ఛాలెంజ్ ను స్వీకరించి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి నిత్యవసర సరుకులు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సుద్దపల్లి గ్రామ ఉపసర్పంచ్ క్రాంతి కుమార్ హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ చేస్తున్న సేవ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి నిస్తునాయని కొనియాడారు.అనాథలకు సేవ చెయ్యడమంటే భగవంతుని సేవ చేయడమేనని అన్నారు.ఇందూరు యువత సేవలు ప్రతి ఒక్కరినీ కదిలిస్తాయాన్ని తెలిపారు.అనంతరం డిచ్పల్లి పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ ముజిముద్దీన్ మాట్లాడుతూ..మానవత్వానికి ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ నిలువెత్తు నిదర్శనమని అన్నారు.బీ.జే.వై.యం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీష్ మాట్లాడుతూ..ఆకలితో అలమటిశీచే అనాథలకు ప్రతినిత్యం అన్నదానం చెయ్యడం గొప్ప విషయమని అన్నారు.ఇలాంటి సేవ కార్యక్రమాలకు మా గ్రామం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఇలాంటి సేవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.మద్దకూరి సాయిబాబు,వి.డి.సి చైర్మన్ జనార్ధన్,వైస్ ఛైర్మన్ కాతదర్ గంగాధర్,దేవ్పల్లి సర్పంచ్ సురేష్,ఇందూరు యువత కార్యవర్గం మద్ది గంగాధర్,కొండా నాగేందర్,దర్శనం రాజు,అఫ్రోజ్ గ్రామ ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**


**చౌదరిగూడ మండలంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన మండల ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు.జిల్లెడ్ చౌదరి గూడ మండల కేంద్రంలో**

**ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 17:సిపారసుతో మంజూరైన ఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు.చౌదరిగూడ మండలం లోని ఇంద్రనగర్ గ్రామానికి చెందిన మోరంబాయి శ్రీను,తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బంగారు రాములమ్మ,వనం పల్లి గ్రామానికి చెందిన కావాలి సునీత,సభవత్ శ్రీను తదితరులకు మంజూరైనా 93,500 విలువగల చెక్కులను పంపిణి చేశారు.తన సిపారసుతో మంజూరైనా చెక్కులను అందించినందుకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారికి చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ జబ్బార్, మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోనేరి నర్సింగ్ రావు,జిల్లెడ్ చౌదరి గూడ మండల మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు, సర్పంచ్ లు మల్కాపహాడ్ గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్ గారు, ముష్టి పల్లి గ్రామ సర్పంచ్ కన్న జంగయ్య గారు,ఇంద్ర నగర్ గ్రామ సర్పంచ్ తనయుడు అక్రమ్,చింతకుంట గ్రామ సర్పంచ్ దేవి రాంచరణ్,ఉప సర్పంచ్లు ముష్టిపల్లి గ్రామ ఉపసర్పంచ్ కన్న మల్లేష్, ఇంద్రానగర్ గ్రామ ఉప సర్పంచ్ శేఖర్, తుమ్మలపల్లి గ్రామ ఉప సర్పంచ్ పిట్టా చంద్ర శేఖర్,చింత కుంట గ్రామ మాజీ సర్పంచ్ హరి నాయక్,మాజీ ఎంపీటీసీ రమేష్, బిఆర్ఎస్ నాయకులు రమేష్ నాయక్,శ్రీనివాస్ రెడ్డి,నల్ల కంటి దశరథం,లింగని నర్సింలు, రమేష్ యాదవ్,ఇంద్రనగర్ శివకుమార్ గౌడ్, బంగారు రాంచెంద్రయ్య,అంకం శేఖర్, వినోద్ నాయక్,సి.జిల్లెడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు చించేటి ప్రకాష్,ఇంద్రనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు జబ్బార్,గుంజల్ పహాడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు తిమ్మాయాపల్లి లాలు,చింత కుంట గ్రామ అధ్యక్షులు మన్యనాయక్,శ్రీరాములు యాదవ్,యాదయ్య గౌడ్, బాలరాజ్,మండల్ సోషల్ మీడియా ఇంచార్జి సత్యం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు..

## ఎప్సెట్ ఫలితాల్లో "వెక్టార్" విద్యార్థుల హవా




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మెయిన్ 17 నేటి శుభోదయ: ఆదివారం విడుదలైన తెలంగాణ ఎప్సెట్ ఫలితాల్లో వెక్టార్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి



మోగించారు.ఇంజనీరింగ్ విభాగంలో మొర స్వగత్ శ్రీవాస్తవ 2630 వ ర్యాంకు సాధించగా,జి.శ్రీనిధి రెడ్డి 4163 వ ర్యాంకు సాధించగా,దువ్వ యశ్వంత్ 4939 ర్యాంకు సాధించగా ఎస్.మనస్విని 5653 ర్యాంకు సాధించారని కళాశాల ఛైర్మన్ మధుసూదన్ జోషి తెలిపారు.ఇరవై వేల ర్యాంకులను ఇరవై ఐదు మంది విద్యార్థులు సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు సంతోష్, కార్తిక్,గజానన్ అభినందించారు.

## అంగరంగ వైభవంగా రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు




శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :కాషాయ దళపతి కల్మషం లేని వ్యక్తి ప్రజల మంచి కోరే మానవత వాది ప్రతిక్షణం ప్రజల కోసం తపించే జనహృదయనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల కోసం నిరంతరం తపించే యువ నాయకులు శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మసీదు బండ బిజెపి ఆఫీసు నందు ఆదివారం గ్రాండ్ గా బర్త్ డే సెలబ్రేషన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ బిజెపి సీనియర్ నాయకులు నల్లూరి పట్టాభిరామ్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది నాగులు మియాపూర్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ మియాపూర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధవి బిజెపి సీనియర్ నాయకులు బావురి చోటా రామ్ బిజెపి యువ మోర్చా నాయకులు సిరిపాటి దుర్గాప్రసాద్ చల్లా నవీన్ పత్తి శివమణి బావురి ప్రేమారాం బావురి సురేష్ కుమార్, సంఘ సేవకులు వై. వి రమణ తది తరులు పాల్గొన్నారు.

## పరోపకారం "మహా ధేయం" - హెల్పింగ్ హోమ్ - మంచి కార్యక్రమం

– కవి రామిశెట్టి రోషయ్య



మధిర, నేటి శుభోదయ ::: ఆదివారం మధిర పట్టణంలో స్థానిక అజాద్ రోడ్ లో ప్రముఖ సంఘ సేవకులు మధిర ఆశ మిత్ర లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న హెల్పింగ్ హోమ్ మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టల కేంద్రంనకు పలువురు దాతలు పాత దుస్తులు, పాత సామానులు శనివారం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి ప్రముఖ విశ్రాంత ఉపాధ్యాయులు కవి రామిశెట్టి రోశయ్య కూటింభికులు తన ఇంటి వద్ద ఉన్న అదనపు స్టీల్ పాత్రలు బట్టలు కొండయ్యకు అందజేశారు. అదే విధంగా రాయపట్నం రోడ్డులో ఉన్న గుర్రాల రామకృష్ణారెడ్డి ఇనుప కడ్డీలు మంచం దుప్పట్లు చీరెలు, మక్కెన కల్పనా సాయి పాత పరుపు లు దిండ్లు వితరణ చేశారు. అదే విధంగా ఇంకా అనేక మంది దాతలు దుస్తులు వితరణగా వాటిని ఆదివారం ఉదయం నిరుపేద కుటుంబాలకు వెంటనే పంచి పెట్టారు. మానవ సేవే భగవంతుని సేవగా భావించి ప్రతి ఒక్కరు పేదలకు, అనారోగ్య బాధితులకు సహాయం చేయాలని ఇలాంటి సేవా కార్యక్రమం చేయటం అభినందనియం అని రామిశెట్టి రోశయ్య అన్నారు. మరోక దాత సమతా ఫిజియో థెరపిస్ట్ తాళ్లూరి నరేష్ కొండయ్య గృహంలో అంద జేశారు. ఈ కార్యక్రమంలో లంకా సేవ ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడటంలో బ్రాహ్మణులు ముందుంటారు

### గోసేవా సమితి జ్యేష్ఠ మాస కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 17 నేటి శుభోదయ:సనాతన ధర్మాన్ని కాపాడటంలో బ్రాహ్మణులు ఎల్లప్పుడూ ముందుంటారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు.గో సేవా సమితి ఆధ్వర్యంలో అధిక జ్యేష్ఠ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం 108 మంది బ్రాహ్మణ దంపతులకు వాయనం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మూడు సంవత్సరాలకు ఒకసారి వచ్చే అధిక జ్యేష్ట మాసంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా పుణ్యం లభిస్తుందన్నారు.సమితి సభ్యులు గో సేవ చేయడమే కాకుండా..హిందూ ధర్మాన్ని కాపాడే అనేక కార్యక్రమాల్లో ముందు ఉండడం అభినందనీయం అన్నారు.అలాగే వైశ్యులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.కార్యక్రమంలో గో సేవా సమితి అధ్యక్షుడు వీరమల్లు రమేష్,లక్ష్మీకాంతం గుప్తా,యాదగిరి గుప్తా,యంసాని రవీందర్ గుప్తా,బ్రాహ్మణులపల్లి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గురుతర బాధ్యత గురువులదే

## విద్యా విజయోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే,కలెక్టర్ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 17 నేటి శుభోదయ :చక్కటి విద్యా బుద్ధులు నేర్పించి భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గురుతర బాధ్యతను ఉపాధ్యాయులు సమర్ధవంతంగా నిర్వహించాలని నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజులో భాగంగా విద్యా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించారు.ఈ



సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ....భావి భారత పౌరులైన విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత గురువులదేనన్నారు.అందుకే సమాజంలో గురువులకు ఎంతో గౌరవం,గొప్ప స్థానం ఉందని గుర్తు చేశారు.2047 వరకు భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దాలనే ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పాన్ని సాకారం చేసేవిధంగా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు.ఏ లక్ష్య సాధనకైనా చదువు ఎంతో తోడ్పాటును అందిస్తుందని చెప్పారు.విద్యారంగంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్న ఫలితంగా ప్రైవేట్,కార్పోరేట్ స్కూల్స్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలను నమోదు చేస్తున్నాయన్నారు.నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ బడుల విద్యార్థులు సాధించిన ఫలితాలే ఇందుకు నిదర్శనం అని పేర్కొన్నారు.అయితే విద్యార్థులు కేవలం మార్కుల సాధనకే పరిమితం కాకుండా,నాణ్యమైన విద్యను ఆర్జించాలన్నారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని అన్నారు.స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని,కలలను సాకారం చేసుకునే దిశగా నిజాయితీతో ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశం చేశారు.భవిష్యత్తులో స్థిరపడేందుకు పదవ తరగతి తరువాత ఎంచుకునే మార్గం ఎంతో కీలకం అయినందున,ఇష్టమైన సబ్జెక్టులతో కూడిన కోర్సులలో చేరాలన్నారు.ఎంచుకున్న గమ్యాన్ని ఎలా చేరుకోవాలి అనే దానిపై స్పష్టత కలిగి ఉండాలని,ఆ దిశగా అంకిత భావంతో కృషి చేస్తే తప్పకుండా లక్ష్యాన్ని చేరుకోగల్గుతారని అన్నారు.స్మార్ట్ ఫోన్లకు అలవాటు పడకుండా పుస్తక పఠనంను అభిరుచిగా మలచుకోవాలన్నారు.అనంతరం విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్,డీఈవో అశోక్,బీ.సీ,మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు నర్సయ్య,కృష్ణవేణి,జిల్లా పౌర సంబంధాల అధికారిణి ఎన్.పద్మశ్రీ,డీసీఈబీ సెక్రెటరీ సీతయ్య,జీఈసీఓ భాగ్యలక్ష్మి, ఎం.ఈ.ఓలు, హెచ్.ఎంలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలి

: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



చింతూరు, నేటి శుభోదయ ::: పోలవరం జిల్లాలోని పదవ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు అర్థమయ్యే రీతిలో, ఒకటికి రెండుసార్లు, బోధించాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. శనివారం రాత్రి చింతూరు మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల నర్సింహా పురం లో పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలకు ఏ విధముగా ఆయా సబ్జెక్టులకు ఉపాధ్యాయులు ఏ విధంగా బోధించుచున్నది పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ పరిశీలించారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని ఈ సంవత్సరం పదవ తరగతి లో వివిధ సబ్జెక్టులలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు ఒక్కొక్కరికి ప్రత్యేకంగా పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలలో ఒక్కొక్క ప్రశ్నకు ఏవిధంగా జవాబులు వ్రాయాలో, పాఠాలు చెప్పాలని ఆయన అన్నారు. ఈ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాలలో ఎంతమంది పదవ తరగతి ఫెయిల్ అయిన బాలికలు ఉన్నది ఆయన ఆరా తీశారు. ఈ సప్లమెంటరీ పరీక్షలకు ప్రత్యేక క్లాసులకు వచ్చిన బాలికలకు ప్రతిరోజు ఏ విధంగా ఆహార పదార్థాలు అందించుచున్నది ఆయన ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నోక్వాల్ కలిసి విద్యార్థులతో భోజనం చేయడం జరిగింది. ఈ సప్లమెంటరీ పరీక్ష కేంద్రంలో ఏ విధంగా ఉపాధ్యాయులు సబ్జెక్టులు వారిగా చదువు చెబుతున్నది లేనిది అదేవిధంగా అర్థమవుచున్నది లేనిది విద్యార్థులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

## ఇంటర్ విద్యార్థినిలకు ఘనంగా సన్మానం




ఏన్కూర్, నేటి శుభోదయ:: విద్యా వార్షికోత్సవాలు భాగంగా ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏన్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించిన ఉమామహేశ్వరి (990),ఎం శైలజ (986), శ్రావ్య (976) సాధించిన విద్యార్థినిల ను శాలువా తో సన్మానించి , పదివేల రూపాయల నగదు బహుమతులు డిఇఓ చైతన్య జై ని , డి ఐ ఈ ఓ రవిబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... ఏన్కూరు కళాశాలలో అధ్యాపక బృందం విద్యార్థుల ను తీర్చి దిద్దుతూ కళాశాల అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని ఆయన అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మీటి కోటి సింహాచలం తోపాటు అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహ ,శివ, అధ్యాపకులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పిలుపుతో ఎలక్ట్రిక్ వాహనంలో అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 17 నేటి శుభోదయ: ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు పెట్రోల్,డీజిల్ ఆదా చేయాలనే ఉద్దేశంతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆదివారం ఈవీ (ఎలెక్ట్రిక్ వెహికల్ )లో ప్రయాణించారు.నగరంలోని పలు కార్యక్రమాలకు ఈవీ కారులోనే వెళ్లి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....యుద్ధ వాతావరణ నేపథ్యంలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నాయని,వాటిని నియంత్రించేందుకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారని చెప్పారు.భారతదేశం 85 శాతం పెట్రోల్,డీజిల్ లను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటామన్నారు.కావున ఆర్థిక మాంద్యాన్ని ముందుగానే అంచనా వేసిన ప్రధాని మోదీ బంగారం,పెట్రోల్,డీజిల్,వంట నూనె తదితర వాటిని ఆదా చేయాలని పిలుపునిచ్చారని పేర్కొన్నారు.ఇందులో భాగంగానే తాను ఎలక్ట్రిక్ వాహనంలో కార్యక్రమాలకు హాజరు కావడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరు ప్రధాని మోదీ పిలుపును పాటిస్తూ ముందుకెళ్లాలని చెప్పారు.

## ప్రశాంత వాతవరణంలో బక్రీద్ పండుగ జరుపుకునే విధంగా పాలకులు చర్యలు చేపట్టాలి

: మొహమ్మద్ సలాం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ నెల 28 న ప్రపంచ వ్యాప్తంగా పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగను ప్రశాంతమైన వాతవరణంలో జరుపుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బక్రీద్ పండుగ వస్తుందని అంటేనే "బలి " అని రెచ్చగొడుతూ అడ్డంకులు సృష్టిస్తున్నారని ఇప్పటికే అన్ని రకాల జంతువుల వ్యాపారస్థుల పై ఒత్తిడి తీసుకోరావటం, ముస్లింల ఏ పండుగ వచ్చిన ఏదో ఒక రకంగా దాన్ని ప్రజల దృష్టిలో ఒక తప్పుడు సమాచారంగా తీసుకోపోవటం ఒక ఆనవాయితీగా మారిందని తంజీమ్ – ఎ –ఇన్సాఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మొహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. ఎక్కడ అడ్డంకులు సృష్టించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రశాంతంగా బక్రీద్ ను జరుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సలాం డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా అధ్యక్షతన ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు నిజాంపేట్ యాఖుబ్, ఎండీ. రెహమాన్, షేక్. చానా, డాక్టర్ ఖాసీం పాషా తదితరులు పాల్గున్నారు.

## లేబర్ కార్డుతో ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి:తెలంగాణ ఆల్ బిల్డింగ్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నగళ్ల రామచంద్రయ్య.




రాజేంద్రనగర్,మే 17(నేటి శుభోదయ):లేబర్ కార్డుతో కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఆల్ బిల్డింగ్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నగల రాంచంద్రయ్య తెలిపారు.ఆదివారం రాజేంద్రనగర్ జోన్ లోని శివరాంపల్లిలో యూనియన్ ఆధ్వర్యంలో వర్కర్స్ కి రక్షణ పరమైన చర్యలపై కార్మికులకు అవగాహన కల్పించారు.కార్మికులు పనిచేస్తున్న క్రమంలో ముందస్తుగా రక్షణ చర్యలు లేకుంటే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి అమావాస్య రోజు కార్మికులు ఎలాంటి పనులకు వెళ్ళరాదని,సెలవుదినంగా పాటించాలని సూచించారు.కార్మికుల సంక్షేమం కోసం ఈ యూనియన్ అవిరాళంగా కృషి చేస్తుందన్నారు.కార్మికులకు ఎవరికైనా ఆపద వచ్చినా,ప్రమాదం జరిగిన వారికి యూనియన్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.కొందరు యాజమాన్యాలు పనికి ముందు ఒక రేటు,పని ముగిశాక మరో రేటు కూలి ఇవ్వడంతో మోసం చేస్తున్నారని,ఇలాంటి ఘటనలు జరగకుండా కార్మికులకు న్యాయం చేసేందుకు యూనియన్ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.కార్మికులకు పని చేసే క్రమంలో రక్షణ పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు చట్ట ప్రకారం కార్మికులకు పని వేతనాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు.రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్ల ఎంతోమంది కార్మికులు భవన నిర్మాణంలో పని చేస్తున్న క్రమంలో ప్రమాదాలకు గురవడమే కాకుండా ప్రాణాలను సైతం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి కార్మికుడు యూనియన్ సభ్యత్వం తీసుకోవాలని కోరారు.మున్ముందు కార్మికుల సంక్షేమం కోసం యూనియన్ కార్మిక చట్ట ప్రకారం వచ్చే సదుపాయాలు,సౌకర్యాలు,హక్కుల సాధన కోసం యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ ఎంప్లాయిస్ స్కిల్ అండ్ స్కిల్డ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదిరాల రవికుమార్,యూనియన్ ఉపాధ్యక్షులు అశోక్,ప్రధాన కార్యదర్శి ఎన్ యాదగిరి,కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి రవీందర్ రెడ్డి,యూనియన్ నాయకులు జంగయ్య యాదవ్,యాదయ్య,జంగయ్య,ఎన్ రాజ్ కుమార్,పి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎం ఈఓ శైలజ లక్ష్మి



ఖమ్మం, నేటి శుభోదయ ::: మండల విద్యా వనరుల కేంద్రం ఖమ్మం నందు విద్యా శాఖ అధికారి శైలజ లక్ష్మి అధ్యక్షతన ఖమ్మం అర్బన్ గవర్నమెంట్ పాఠశాలలో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ తరపున రీజియన్ ప్రెసిడెంట్ యం జి నవాబ్ పాషా ఆధ్వర్యంలో పాల్గొని ప్రసంసాపత్రం, శాలువ తో 25 మంది విద్యార్థులకు సత్కరించటం జరిగింది. ఈ సందర్భంగా నవాబ్ పాషా మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు మంచి విద్య ను అందిస్తు న్నాయని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాగరాజు దేవర ప్రెసిడెంట్ ఇంపాక్ట్ ఇగ్నేటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంపాక్ట్ తరుపున సుప్రియ, ట్రైనింగ్ కో ఆర్డినేటర్ ,సర్వీస్ కో ఆర్డినేటర్ వి డి యస్ ప్రసాద్, రీజియన్ సెక్రటరీ యం శ్రీనివాస రావు, బి నరసింహారావు పాల్గొన్నారు. విద్యార్థుల తో పాటు తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## ఇసుక అక్రమ రవాణాపై చీత ఫోర్స్ మెరుపు దాడి -- 1 భారీ లారీ స్వాధీనం

### : పోలీస్ కమీషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 17 నేటి శుభోదయ:ఆదివారం నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రత్యేక ఆదేశాల మేరకు,అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు చీత ఫోర్స్ బృందాలు జిల్లావ్యాప్తంగా కఠిన తనిఖీలు నిర్వహించారు.ఈ చర్యల్లో భాగంగా సి.సి.ఎస్ ఏసీపీ ఇంచార్జ్ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో సిబ్బంది ఆదివారం వెల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీలలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక భారీ 14 టైర్స్ లారీని గుర్తించి వెంటనే పట్టుకున్నారు.పోలీసుల ప్రాథమిక విచారణలో,ఆ లారీ ద్వారా ఇసుకను అనధికారికంగా తరలిస్తున్నట్లు అనుమానం వ్యక్తమైంది.వెంటనే వాహనాన్ని నిలిపివేసి స్వాధీనం చేసుకున్నారు.డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు.తరువాత పట్టుబడిన లారీని తదుపరి చట్టపరమైన చర్యల కోసం సంబంధిత వెల్పూర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకి అప్పగించారు.కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల హెచ్చరిక:అక్రమ ఇసుక తవ్వకాలు,రవాణా వంటి కార్యకలాపాలు చట్టరీత్యా నేరమని పోలీసులు స్పష్టం చేశారు.ఇలాంటి చర్యల్లో ఎవరు పాల్గొన్నా కఠిన చర్యలు తప్పవని,జిల్లా వ్యాప్తంగా నిరంతర నిఘా కొనసాగుతుందని అధికారులు హెచ్చరించారు.జిల్లాలో సహజ వనరుల సంరక్షణకు,అక్రమ వ్యాపారాల నియంత్రణకు చీత ఫోర్స్ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## నాయుడు గురుస్వామి సంస్కరణ సభ నిర్వహించిన అయ్యప్ప స్వామి భక్త బృందం



నేటికీ శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: సదాశివపేట లోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో కీర్తిశేషులు నాయుడు గురుస్వామి సంస్మరణ సభను అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో సదాశివపేట మరియు సంగారెడ్డి గురు స్వాములు పాల్గొని నాయుడు స్వామి చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో గోనెశంకర్, ఆర్ఐ సుధాకర్, చింత గోపాల్, ఓదెల రవీందర్, చెన్నాకర్, డాకూరి అశోక్ గౌడ్, ఓదెల విలాస్, అమ్రాధి రాచన్న మరియు నాయుడు గురు స్వామి వారి యొక్క కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నర్కుడ గ్రామ ప్రజలు దోమ కాటుకు మల్లికాకుండా ముందస్తుగా మందు పిచికారి

### :నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్





రాజేంద్రనగర్,మే 17(నేటి శుభోదయ):గ్రామ ప్రజలు దోమ కాటుకు బలికాకుండా ముందస్తు జాగ్రత్తగా పారిశుద్ధ పనులతో పాటు దోమల మందు పిచికారి చేయించడం జరుగుతుందని నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ తెలిపారు.ఆదివారంనర్కుడ గ్రామంలో దోమల నివారణ చర్యల్లో భాగంగా గ్రామ సర్పంచ్,శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ఆదేశాల మేరకు గ్రామంలోని పలు వార్డుల్లో ఫాగింగ్, పారిశుధ్య పనులు నిర్వహించడం జరిగిందన్నారు.గ్రామ ప్రజలు దోమల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా చేపట్టిన ఈ ఫాగింగ్ కార్యక్రమంపై గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..ప్రజల ఆరోగ్యం తమకు అత్యంత ముఖ్యమని,గ్రామంలో పారిశుధ్యం,దోమల నివారణ చర్యలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టిజి ఎఫ్ సెట్ 2026 ఫలితాలలో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం



ఖమ్మం, నేటి శుభోదయ ::: టిజి ఎఫ్ సెట్ -2026 ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వర , యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. ఇంజనీరింగ్ , అగ్రికల్చర్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ఎ.శిశిర్ సాయి- 39, వి.ఎస్.ఎస్ లక్ష్మి-77, ఎస్ గిరీశ్వర్ రెడ్డి-213, జేఎల్ఎస్ మైత్రేయి- 330, ఈ. హర్షిత్- 364, ఏ మోక్షిత సాయి- 464,జె.చరణ్ తేజ్-549,ఎం.సాయి సత్విక-604, ఆర్. మేదిని-1165, జీ ప్రహర్ష- 1431, కె.భరత్ కుమార్-1508, పి కావేరి - 1547, ఎం.జస్వంత్ సాయి- 1560, ఎస్ డి సామ్యాసమర్-1595, పి హర్షవర్ధన్ -1631, పి జస్వంత్ కుమార్-1740, ఎం. వెంకటేశ్వర్లు- 1896 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఏలూరి వంశీకృష్ణ, ఏవో నిరంజన్ కుమార్, అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# టిజి ఎఫ్ సెట్ --2026లో ఎస్ఆర్ విద్యార్థుల ఘన విజయభేరి

## మరోసారి అద్భుత ఫలితాలతో చరిత్ర సృష్టించిన ఎస్ఆర్ జూనియర్ కళాశాల




ఖమ్మం, నేటి శుభోదయ ::: టిజి ఎఫ్ సెట్--2026 ఫలితాలలో ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఘన విజయం నమోదు చేశారని కళాశాల చైర్మన్ వరదారెడ్డి అన్నారు.విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావం, తల్లిదండ్రుల విశ్వాసం కలిసి ఈ అద్భుత విజయానికి కారణమయ్యాయని తెలిపారు. నాణ్యమైన విద్య, కాన్సెప్ట్ ఆధారిత బోధన, నిరంతర పరీక్షలు, ప్రత్యేక పర్యవేక్షణతో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఎస్ఆర్ విద్యాసంస్థలు మరోసారి తమ ప్రత్యేకతను నిరూపించుకున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు భూక్య గణేష్ -- ర్యాంక్: 2021, గణిపిశెట్టి వరుణ్ తేజ్ -- 2232, ఎం. సాయి అవినాష్ -- 2635,నేతింటి భవ్య -- 2811, బానోత్ సాయి రజిని -- 3308, తుమాటి హరీష్ -- 4372, పసుపులేటి అనూష -- 5089,ఎస్.కె కమ్రాన్ ముస్తఫా -- 5639, చదరాసుపల్లి తేజ -- 6039, కొట్టే అక్షిత -- 6246,జి చంద్రకళ -- 6313, నామ మేధ -- 6538, అస్మా ఫాతిమా -- 7259, కె ఇందు -- 7298, వి హృతిక -- 7724, సూర్య విరాట్ -- 8575, పాయెలి రమ్య శ్రీ -- 8634, వంకాయల కరుణ్య -- 8958, గొరింట్ల నివాస్ -- 9155, ఎన్. హిమాజ -- 9613 సాధించారని తెలిపారు. మా విద్యార్థులు సాధించిన ఫలితాలు ఎస్ఆర్ విద్యాసంస్థల నాణ్యతకు నిదర్శనమని అన్నారు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని మా విద్యార్థులు నిరూపించారని తెలిపారు. డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులపై ఒత్తిడి లేకుండా, కాన్సెప్ట్ ఆధారిత బోధన అందించడం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.సీఈఓ సురేందర్ రెడ్డి, చీఫ్ జోనల్ ఇంచార్జ్ సదన్ రావు , డీజీఎం గోవర్ధన్ రెడ్డి, జోనల్ ఇంచార్జ్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం వంటి నగరాల నుండి రాష్ట్ర స్థాయి ర్యాంకులు రావడం వెనుక అధ్యాపకుల అహర్నిశల కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల విశ్వాసం ప్రధాన కారణాలు" అని కొనియాడారు. డీన్ శ్రీనివాస్ రెడ్డి , ప్రిన్సిపాల్స్ అశోక్ , శ్రీనివాస్ , విజయ్, విద్యార్థులకు , వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## టిజి ఎఫ్ సెట్- 2026 ఫలితాలలో రెజొనెన్స్ జయకేతనం



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ఎఫ్ సెట్ - 2026 ఇంజనీరింగ్ , అగ్రికల్చర్ ఫలితాలలో రెజొనెన్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఖమ్మం జిల్లాలోనే అగ్రగామిగా నిలిచారని కళాశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్రావు తెలిపారు.దఇంజనీరింగ్ విభాగంలో ఎల్. రామ్మోహన్ రెడ్డి 591, ఎండి. నిఖత్ పర్వీన్ 868, కె. సంతోష్ 1772, ఎం. హారిక 2387, ఎం. మోక్షిత 3349, ఎస్. లిఖిత 4286, జి. భరత్ చంద్ర 5470, ఎం. మన్విత శ్రీ 5871, బి. సంయుత 6723 , అగ్రికల్చర్ విభాగంలో కె. సింధు 673, ఎం. పద్మ వచన్ 1979, కె.హారిక రెడ్డి 2121, విష్ణు 3295, కె. నవ్య 4971, శ్రీ లహరి 6987, సిహెచ్ . ధన్యత 9002, షేక్ రంషా రూహి 9136 వంటి ర్యాంకులు సాధించారని తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, భోదనానుభవం కలిగిన మేనేజ్మెంట్ ఈ విజయానికి కారణమని, ఇంటర్ తో పాటే జేఈఈ, ఐఐటీ,నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణనివ్వడం వలన ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. సాధారణ విద్యార్థులతో సైతం, అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ మూలంగానే ఇంతటి ఘన విజయం సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ సతీష్ , భాస్కరెడ్డి , అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మొదటి బ్యాచ్లోనే టిజి ఎఫ్ సెట్ - 2026 అద్భుత ఫలితాలు సాధించిన స్టెమ్ స్పార్క్ విద్యార్థులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలోని శ్రీనగర్ కాలనీలోని స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఆదివారం ప్రకటించిన టిజి ఎఫ్ సెట్- 2026 ఫలితాలలో మొదటి బ్యాచ్ విద్యార్థులు సంచలన విజయాలను సాధించి ప్రభంజనం సృష్టించారని స్టెమ్స్పార్క్ డైరెక్టర్ కొండా శ్రీధర్రావు తెలిపారు. టిజి ఎఫ్ సెట్-- 2026 రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలలో 75 మంది పరిమిత విద్యార్థులతో మొదటి ప్రయత్నంలోనే మొదటి బ్యాచ్ ప్రతిష్టాత్మక అఖండ విజయాలను సాధించారని పేర్కొన్నారు . స్టెమ్స్పార్క్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సిహెచ్. వెంకటసాయి వవన్ -1013, ఎమ్. నాగస్మిత 3604, కె. శ్రీకర్ -5478, సిహెచ్. గాయత్రి 9529, సిహెచ్. హిమజ- 10914, బి. వెంకట మోహన్ తారక్ 11747, ఎం. ఆస్రీత మహి- 12259, బి. బ్రాహ్మణి - 14884, ఎం. హర్షిత 15140, ఎమ్ తరుణ్ సాయి 16181, బి. చరణ్య 16500, టి. షణ్ముక ప్రియా 17650, వై. దిలీష్ రెడ్డి - 19904 ర్యాంకులతో పాటు 13 మంది విద్యార్థులు ఇరవైవేల లోపు ర్యాంకులను సాధించి విజయకేతనం ఎగురవేశారని అన్నారు. 57 మంది విద్యార్థులు టిజి ఎప్ సెట్-2026 లో అర్హత సాధించారని తెలిపారు. అతి తక్కువ విద్యార్థులతో మొదటి బ్యాచ్లోనే టిజి ఎప్ సెట్ 2026 లో రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలలో అత్యద్భుత ఫలితాలను సాధించి విజేతలుగా నిలిచారని, పోటీ పరీక్షలలో విజయమే లక్ష్యంగా కళాశాలను స్థాపించి సామాన్య విద్యార్థులతో కూడా అసమాన్య ఫలితాలను సాధించామని, స్టెమ్స్పార్క్ విద్యార్థులు టిజి ఎప్ సెట్ 2026, లోనే కాకుండా నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షలలో కూడా అత్యుత్తమ ర్యాంకులు సాధించి తమ ప్రతిభను చాటారని తెలిపారు. నీట్,ఐటి, ఐఐటీ సీట్ల సాధనే లక్ష్యంగా క్రమబద్ధమైన ప్రణాళికతో బోధన చేస్తామని తెలియజేసి టిజి ఎప్ సెట్ - 2026 లో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు అభినందనలు , శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు , ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.

## పోలీసు కుటుంబాలకు చెందిన పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారి విద్యా ప్రగతికి తోడ్పడాలనే ఉద్దేశ్యంతో "స్పార్క్" కార్యక్రమం నిర్వహణ

### మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు, ప్రశంసా పత్రాలు, రివార్డులు అందజేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్.




నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పోలీసు కుటుంబాలకు చెందిన పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారి విద్యా ప్రగతికి తోడ్పడాలనే ఉద్దేశ్యంతో తేది: 16.05.2026 న సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో "స్పార్క్" కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. ముందుగా పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సంగారెడ్డి జిల్లా విద్యార్థులందరికీ జిల్లా పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పోలీసు కుటుంబాలకు చెందిన పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారి విద్యా ప్రగతికి తోడ్పడాలనే లక్ష్యంతో "స్పార్క్-(సపోర్టింగ్ పొటెన్షియల్ అకడమిక్ రైజ్ ఫర్ ఖాకీ కిడ్స్)" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. "స్పార్క్" అనేది చిన్న నిప్పురవ్వ లాంటిదని, దానిని సక్రమంగా ఉపయోగిస్తే వెలుగుని, ఉపయోగాన్ని ఇస్తుందని అన్నారు. అదే నిర్లక్ష్యం చేస్తే పెద్ద అగ్నిలా మారి నియంత్రణకు అందకుండా పోవచ్చని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే పిల్లల్లో ఉన్న ప్రతిభను సరైన దిశలో ప్రోత్సహిస్తే వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు.పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల జీవితంలో ఎంతో కీలకమైన దశ అని, ఈ సమయంలో విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. అదే చెడు అలవాట్లకు బానిసలైతే జీవితంలో ముందుకు సాగడం కష్టమవుతుందని తెలిపారు.సెల్‌ఫోన్‌ను పిల్లలు మంచి పనుల కోసమే వినియోగిస్తున్నారా లేదా అన్న విషయాన్ని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. అలాగే పిల్లలను మరీ కఠినంగా గానీ, అతిగా గారాబంగా గానీ పెంచకుండా సమతుల్య విధానంలో పెంచాలని సూచించారు.90కి పైగా శాతం మార్కులు సాధించడం సాధారణ విషయం



కాదని, అది విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ జిల్లా పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ "స్పార్క్" కార్యక్రమం ద్వారా పోలీసు కుటుంబాల పిల్లల్లో విద్యాపట్ల మరింత ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాల్లో కూడా ముందుండాలని అన్నారు.కష్టపడే తత్వాన్ని నమ్మినవారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, ప్రతి విద్యార్థి పెద్ద కలలు కనాలని, ఆ కలలను నిజం చేసుకునేందుకు పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విజయం ఒక్క రోజులో రాదని, నిరంతర కృషి, సమయపాలన, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారికి అండగా నిలిచిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.మీ తల్లిదండ్రులు (పోలీసులు) మీకు సరైన సమయం ఇవ్వలేకపోవచ్చని, ముఖ్యంగా పండుగలు, ఇతర ఉత్సవాల సమయంలో వారు రాత్రింబవళ్లు విధులు నిర్వహించడం వల్లనే ప్రజలు ఆనందంగా, ప్రశాంతంగా జీవిస్తున్నారని, అందుకు కారణం మీ తల్లిదండ్రులేనని గుర్తించాలని అన్నారు. మీ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి, ప్రశంసా పత్రాలు, రివార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిటిసి అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి పద్మావతి, డీఎస్పీలు సత్యయ్య గౌడ్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్, సైదా నాయక్, ఆర్‌డీఎస్పీ నరేందర్, జిల్లా ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు సురేష్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 17 నేటి శుభోదయ:ఆదివారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నందిపేట్ మండలంలో పలు శుభకార్యాలలో పాల్గొన్నారు.బాద్గుణ గ్రామానికి చెందిన పురుషోత్తం రెడ్డి సోదరుడు శ్రీకాంత్ దంపతుల కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఉమ్మెడ గ్రామానికి చెందిన గాజుల సాగర్ కుమారుల నూతన వస్త్రలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు.ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తో పాటు బాద్గుణ ఉప సర్పంచ్ శివ,ఉమ్మెడ మాజీ ఉప సర్పంచ్ గుడ్డోళ్ల సాయి రెడ్డి,భూతం సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ జిల్లా కోర్ కమిటీ సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 17 నేటి శుభోదయ ఫఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన జిల్లా కోర్ కమిటీ సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్,శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ,పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి,శిక్షణ తరగతుల ఇంచార్జి గోలి మధుసూదన్,రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వా లక్ష్మి నరసయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్,వడ్డీ మోహన్ రెడ్డి కంచెట్టి గంగాధర్,గద్దె భూమన్న,భరత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతంకర్ లక్ష్మి నారాయణ,నాగోల్ల లక్ష్మి నారాయణ,నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో జిల్లాలో పార్టీ బలోపేతం,ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన ఆందోళనలు,ఎస్ ఐ ఆర్ అంశంపై పార్టీ చేపట్టాల్సిన పోరాట కార్యాచరణ,అలాగే గ్రామ స్థాయి వరకు పార్టీని మరింత బలంగా తీసుకెళ్లే విధానంపై విస్తృతంగా చర్చించారు.రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని నాయకులు నిర్ణయించారు.

# టి.ఎస్. ఎఫ్ సెట్ ఫలితాల్లో అగ్రశ్రేణి ర్యాంకులతో 'హార్వెస్ట్' కళాశాల



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ వారు ఆదివారం ప్రకటించిన ఎఫ్ సెట్ ఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి ర్యాంకులు సాధించినట్లు 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి తెలిపారు.2026-27 విద్యాసంవత్సరానికి గానూ తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ చదువుకొనుటకు నిర్వహించే ప్రవేశ పరీక్ష టి.ఎస్ ఎఫ్ సెట్ ఈనెల 9వ తేదీన నుండి 11వ తేదీ వరకు నిర్వహించారు. తమ కళాశాల నుండి ఇంజనీరింగ్ విద్యకుగానూ 275 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష వ్రాయగా, చామర్తి క్రిష్ణమాధుర్ 152వ ర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారని తెలిపారు. ఎం.సాయిచరణ్ 554వ ర్యాంకు, చామర్తి క్రిష్ణ మనోజ్ఞ 776వ ర్యాంకు, బి. స్ఫూర్తి 1098వ ర్యాంకు, కె. లోకేష్ 1256వ ర్యాంకు, సి.హెచ్. దుర్గా ప్రసాద్ 1575వ ర్యాంకు, పి.అన్విదా రెడ్డి 1786వ ర్యాంకు, వి.జగత్ 1920వ ర్యాంకు, టి. వివేకనందు 2163వ ర్యాంకు, పి.గోవర్షా 2753వ ర్యాంకు, కె. సాయిభార్గవి 2870వ ర్యాంకులు సాధించారని వారు వివరించారు. ఎం.పి.సి విభాగంలో 5 వేల లోపు 15 మంది, 10వేల లోపు 33 మంది, 20వేల లోపు 69 మంది ర్యాంకులు సాధించారన్నారు. వివిధ కేటగిరీలలో 30వేల లోపు ర్యాంకు సాధించిన 93 మంది టాప్ కళాశాలల్లో సీటు సాధించే అవకాశం ఉందన్నారు. తమ కళాశాల నుండి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 95శాతం మంది ఇంజనీరింగ్ విద్యనభ్యసించుటకు అర్హత సాధించడం జరిగిందన్నారు. బై.పి.సి విభాగంలో జె. పూజిత 986వ ర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. తదుపరి బి.శ్రీహర్షిణి 3206 వ ర్యాంకు, వి.సత్యదీప్ రెడ్డి 3493వ ర్యాంకు, సిమ్రాన్ కౌసైన్ 3970వ ర్యాంకులు సాధించారన్నారు.ఆదివారం 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సిరికొండ విద్యార్థిని ఘనత

జిల్లా టాపర్ సుదీప్తికి ఘన సత్కారం

నిజామాబాద్ రూరల్ సిరికొండ



నేటి శుభోదయ ప్రతినిధి :ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్యా విజయోత్సవాల్లో ఎస్ఎస్సీ (రూజ)-2026 లో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిన సిరికొండ జడ్పీహెచ్ఎస్ (గ్రూ) విద్యార్థిని మాలేపు సుదీప్తిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తుల కమిషన్ చైర్మన్ గడుగు గంగాధర్ రూ. 10 వేల నగదు బహుమతి, ప్రశంసా పత్రంతో సత్కరించారు.

# జాతీయ స్థాయి హాకీ క్రీడాకారులకు ఘన సన్మానం

10,000 నగదు బహుమతి, సర్టిఫికేట్ల ప్రధానం



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతి నిధి )ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమంవివరాలు:రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో' భాగంగా ఈరోజు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా జాతీయ



స్థాయిలో రాణించిన తూంపల్లి హాకీ క్రీడాకారులకు ?10,000 నగదు బహుమతి మరియు సర్టిఫికేట్ల ప్రధాన ఉత్సవం నిర్వహించారు.?జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి గారు, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా గారు మరియు గడుగు గంగాధర్ గారు ముఖ్య అతిథులుగా విచ్చేసి తమ చేతుల మీదుగా ఈ బహుమతులను అందజేశారు.నగదు బహుమతి గ్రహీత: తూంపల్లికి చెందిన జాతీయ హాకీ క్రీడాకారుడు కంచర్ల పవన్ 10,000 నగదు బహుమతిని అందుకున్నారు.?సన్మానం పొందిన ఇతర క్రీడాకారులు: పవన్, రసజ్ఞ, యోగేష్, సిద్ధార్థ్, మరియు పల్లవిలను సర్టిఫికేట్లు, శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేతలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆదివారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు వీరభద్రం తదితర నాయకులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి బండ చెరువు కబ్జాదారుల చేతుల్లో.

## యదేచ్ఛగా కన్స్ట్రక్షన్ నిమ్మకు

## నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్,హైడ్రా అధికారులు



మల్కాజ్గిరి,మే 17(నేటి శుభోదయ):మల్కాజ్గిరి బండ చెరువు కబ్జాదారుల చేతుల్లో యదేచ్ఛగా కన్స్ట్రక్షన్ జరుగుతోంది.ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి వారి ఇష్టానుసారంగా కన్స్ట్రక్షన్ చేస్తూ ఉన్నారు.ప్రభుత్వ అధికారులు థాయిలాలు పుచ్చుకొని చూసి చూడనట్టు వదిలేస్తున్నారు మరి ప్రభుత్వ భూములు ప్రభుత్వానికి అవసరం లేదా హైడ్రా కొన్ని రోజులు కంటి తుడుపు చర్యలుగా వచ్చారు వెళ్లారు కానీ,యదేచ్ఛగా ఈ బండ చెరువు చుట్టూతా కబ్జాల పర్యంతం జరుగుతా ఉంది.మరి దీని మీద ప్రభుత్వం దృష్టి పెడుతుందా? లేక కబ్జాదారులు ఇచ్చే కమిషన్లకు కక్కుతి పడి ఏమి ఎరగనట్టు నటిస్తుందా మా నేటి శుభోదయం పత్రిక గత 15 రోజులుగా నిసీదుగా పరిశీలించి దాని తర్వాతనే కొన్ని ఫోటోలు వెలికి తీసుకురావడం జరిగింది.మరి దీని మీద ప్రభుత్వాధికారులు గాని రాజకీయ నాయకులు గాని ఏ విధంగా స్పందించి ఆ ప్రభుత్వ భూములను కాపాడుతారో భగవంతునికే తెలియాలి. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని కోరుకుంటూ..







# భద్రాచలంలో అంగరంగ వైభవంగా గోదావరి మాత నదిహారతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 17,( నేటి శుభోదయ),అధిక జేష్ఠ మాసం శుక్లపక్షం పాడ్యమిని పురస్కరించుకొని భక్తుల కోలహాలం జై జై దానాలతో భద్రాచలం గోదావరి మాత నదిహారతి పురోహితుల మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని పురోహితులు రామవజ్జల రవికుమార్ అన్నారు. ఆదివారం నాడు శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో అధిక జేష్ఠ మాసం ఆదివారంతో ప్రారంభమైనందున లోకకళ్యాణ అర్థం అధిక మాసం లో చేసే సత్కార్యాల వల్ల గోదావరి మాత, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శుభాశీస్సులతో ప్రజలకు ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధి జరుగుతుందని, ఈ అధిక మాసంలో చేస్తున్న గోదావరి హారతి వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన భక్తులకు తెలిపిన అనంతరం భక్తి గీతాలతో భక్తుల జై శ్రీరామాయ నమః అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే స్రుశింప చేసి పూజా ద్రవ్యాల తో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన ఆనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామాను గ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, రవికుమార్ శర్మ, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి శ్రీ రాఘవేంద్ర బట్టల షాప్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సత్య ప్రసాద్ శర్మ, కృష్ణమాచార్య, కదంబరి కృష్ణ శర్మ, రామాచార్యులు, కంజర్ల సుబ్రహ్మణ్యం, తేజ శర్మ, వీరభద్ర శర్మ, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో దొంగతనాల ముప్పు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కొమురవెల్లి, 17 మే 2026 : నేటి శుభోదయ: వేసవికాలంలో దొంగతనాలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం పోసాన్ పల్లి గ్రామంలో దొంగతనాలపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎండాకాలంలో రాత్రి వేళల్లో మహిళలు ఆరుబయట నిద్రించడాన్ని దొంగలు ఆసరాగా చేసుకుంటున్నారని, కావున జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఇళ్లకు తాళాలు వేసి విహారయాత్రలు లేదా తీర్థయాత్రలకు వెళ్లేవారు ఆ సమాచారాన్ని ముందస్తుగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని కోరారు. గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు లేదా అనుమానితులు వస్తే వెంటనే డయల్ 100 నెంబరుకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ప్రతి గంటకు గ్రామాన్ని పర్యవేక్షిస్తూ రాత్రి గస్తీని ముమ్మరం చేశామని, అనుమానితుల వేలిముద్రలను సేకరించేందుకు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.

## ప్రజల్లో ధైర్యం నింపిన గ్రామ పెద్దలు:

గ్రామంలో దొంగతనాల భయాన్ని పోగొట్టి, ప్రజల్లో మనోధైర్యం నింపడం కోసం పోసాన్ పల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ జేరిపోతుల నర్సయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు వంగలి నర్సింలు, ఫీల్డ్ అసిస్టెంట్ వేముల శ్రీశైలం కురుమ సంఘం అధ్యక్షుడు పుల్ల రాయుడు, వార్డు మెంబర్ జాప అనిల్ ముదిరాజ్, కారొబార్ కూర మహేష్, గ్రామ పంచాయితీ సిబ్బంది జేరిపోతుల నర్సయ్య, ఎంకి ఎల్లయ్యలు రాత్రి నిద్రించి, ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

ప్రజలకు తోడుగా నిలిచేందుకు వీరంతా రాత్రి వేళల్లో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దే నిద్రించి ఆదర్శంగా నిలిచారు. అలాగే ఈ రోజు ఆదివారం రోజున కూడా చాటింపు చేసి ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బండి సంజయ్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి : కేటీఆర్



హైదరాబాద్, నేటి శుభోదయ ::: పోక్సో చట్టం కింద బండి భగీరథ్ అరెస్ట్ అయిన నేపథ్యంలో ఈ కేసు నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని ప్రధాని మోదీని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎల్ బీ నగర్‌లో నిర్వహించిన 'నా బూత్ నా భవిష్యత్తు' కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. ప్రధాని మోదీ 'బేటీ పడావో.. బేటీ బచావో' అంటున్నారన్నారు. కేవలం ఇది నినాదాలకే పరిమితమైతే న్యాయం జరగదని పేర్కొన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారి కేంద్రమంత్రి కుమారుడి మీద లుకౌట్ నోటీస్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని చెప్పారు. బండి సంజయ్‌ను కేంద్రమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయకపోతే ఈ కేసు విచారణ సజావుగా జరిగే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తప్పు చేసిన కొడుకుని తొమ్మిది రోజులు దాచి పెట్టారంటూ కేంద్రమంత్రి సంజయ్‌పై ఆయన నిప్పులు చెరిగారు. సంజయ్ లాంటి వ్యక్తి పదవిలో కొనసాగడం తెలంగాణకే కాదు. భారతదేశానికి కూడా అవమానకరమన్నారు. కేంద్ర మంత్రి కొడుకు మైనర్ బాలికకు అన్యాయం చేశాడని విమర్శించారు. మైనర్ బాలిక తల్లిదండ్రుల్ని స్వయాన కేంద్ర మంత్రి భయభ్రాంతులకు గురిచేశారని గుర్తు చేశారు. ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. హనీ ట్రాప్ అని, మీడియాను మనీ ట్రాప్‌లో వేసి, సీఎం రేవంత్, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఇద్దరూ మీడియాలో వార్తలు రానీవ్వకుండా చేశారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి పదవి నుంచి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే తన మీద అఘాయిత్యం జరిగినా ముందుకు వచ్చే ధైర్యం ఏ ఆడబిడ్డ చేయదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే బండి సంజయ్‌ను కేంద్రమంత్రి పదవి నుంచి తొలగించి ఈ కేసు విచారణను నిష్పక్షపాతంగా జరిపించాలని కేంద్రానికి ఆయన స్పష్టం చేశారు.కేంద్రమంత్రి ఎన్ని రకాలుగా బెదిరింపులు, ఒత్తిళ్లు తెచ్చినా బాధిత బాలికకు తల్లి అండగా నిలబడిందన్నారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి ఇద్దరూ కుమ్మక్కై ఆ అమ్మాయికి అన్యాయం చేయాలనుకున్నా ఆ తల్లిదండ్రులు వెనకడుగు వేయలేదని తెలిపారు. బాలిక తరపున పోరాటం చేసిన బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగానికి ఈ సందర్భంగా కేటీఆర్ అభినందనలు తెలియజేశారు. బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కూడా ఈ కేసులో చాలా గట్టిగా కొట్లాడారని గుర్తు చేశారు. బండి భగీరథ్ లొంగిపోయాడు, అరెస్టయ్యాడంటూ డ్రామా నడుస్తున్నదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు.

# ఖమ్మం నగరంలో అక్రమ కట్టడాలను అడ్డుకోరా



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో పలు చోట్ల అక్రమ కట్టడాలను అడ్డుకోరా అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరంలో పలు చోట్ల టౌన్ ప్లానింగ్ అధికారుల కన్నుసన్నలలో అక్రమ కట్టడాలు జరుగుతున్న కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి నెలకొంది. ఖమ్మం నగరంలో ఖిల్లా, నెహ్రూ నగర్, శ్రీనివాసనగర్ సమీపంలో గల అయ్యప్ప స్వామి దేవాలయానికి ఎదురుగా ఉన్న పరిశ్రమ పేరుతో ఉన్న ప్రాంగణంలో నిర్మాణం జరుగుతున్న ఆపాలనే విధంగా చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు నిద్ర పోతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నిర్మాణం పై సంబంధించిన అధికారులకు ఆ స్థల యాజమాన్యం ఫిర్యాదు చేసిన కనీసం చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఇదే విషయం పై సంబంధించిన టౌన్ ప్లానింగ్ అధికారిణి వివరణ కోరగా నోటీసులు జారీ చేశాం అని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే ఆ నిర్మాణాని కూల్చి వేసి సంబంధిత వ్యక్తులపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. మరోవైపు నెహ్రూ నగర్ ఓ వైద్యుడు బహుళా అంతస్తుల భవనాన్ని నిర్మిస్తుంటే కనీసం చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఈ అక్రమ నిర్మాణాలపై అధికారులు కూడా నోరు మూయాల్సిందే. ఆ డివిజన్ మాజీ కార్పొరేటర్ మౌనంగా ఉన్నారంటే దేనికి సంకేతం అనే అనుమానం కలగమానదు. ఖమ్మం నగరంలో పలు చోట్ల రెసిడెన్షియల్ జోన్ ఉన్న ఏరియాలో కమర్షియల్ ఫంక్షన్ హాల్ ఉండటం కూడా తప్పు అని చెప్పక తప్పదు. ఫంక్షన్ హాల్ వల్ల ఏళ్లుగా అనేక ఇబ్బందులు గురి అవుతున్న స్థానికులు పలు మార్లు సంబంధించిన అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం అని తెలిపారు. ఫంక్షన్ హాల్ కు సరియైన పార్కింగ్ లేక స్థానికుల ఇళ్ళ ముందలే భారీ వాహనాలు పార్కింగ్ చేస్తున్న వైనం ఖమ్మం నగరంలో పలు చోట్ల చోటు చేసుకుంది. ప్రముఖ హాస్పిటల్, రైల్వే స్టేషన్ ప్రభుత్వ హాస్పిటల్స్, బస్టాండ్ లకు ప్రధాన దారిని సైతం ఆక్రమించి వాహనాలను రోడ్డు పై పార్కింగ్ చేస్తున్న చర్యలు శూన్యం అని తెలిపారు. పాలు చోట్ల నిత్యం ట్రాఫిక్ జామ్, అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితి తో మృత్యువాత పడ్డ ఎందరో పేషెంట్లు కథనాలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. ఇవేకాక ఫంక్షన్ హాల్ లో సంబరాలు చేసుకుంటున్నప్పుడు బాణాసంచాల మారుమూతతో స్థానికులు నిద్రాహారాలు లేకుండా బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నామంటూ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసులు అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు ఇచ్చిన అగో వస్తున్నాం, ఈగో ఆపుతున్నము చెపుడే తప్ప చర్యలు శూన్యం అని తెలిపారు. ఇన్ని దారుణాలు జరుగుతున్న ఫంక్షన్ హాల్ యజమాన్యం వెనుక వైపు నుంచి మరో కమర్షియల్ కట్టడం నిర్మిస్తుండటంతో ఆగ్రహం వ్యక్త పరుస్తున్న స్థానికులు. ఇన్ని రకాలుగా ఫిర్యాదులు ఇచ్చిన వారికే వత్తాసు పలుకుతూ బడా బాబుల కోసమే అధికారులు పనిచేస్తున్నట్టుగా కనిపిస్తుందంటూ స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.లేదంటే ఉద్యమం తప్పదు అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు.

